FOR ADS.......
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :125 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ గురువారం- 25 -డిసెంబర్ - 2025

## బాహుబలి' రాకెట్ ప్రయోగం విజయవంతంపై ఇస్రోకు ఏపీ గవర్నర్, సీఎం అభినందనలు



**శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఎల్వీఎం3-ఎం6 మిషన్ ఘన విజయం**

**కక్ష్యలోకి చేరిన అత్యంత భారీ ఉపగ్రహంగా బ్లూబర్డ్ బ్లాక్-2 రికార్డు**

**భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యానికి అంతర్జాతీయ గుర్తింపు**

ఢిల్లీ: శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈరోజు విజయవంతంగా ప్రయోగించిన ఎల్వీఎం3-ఎం6 మిషన్‌పై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహమైన బ్లూబర్డ్ బ్లాక్-2ను కక్ష్యలోకి చేర్చిన ఈ ప్రయోగాన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు విజయవంతం చేశారు. ఈ ఘన విజయంపై ఏపీ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. భారత భూభాగం నుంచి ఇప్పటివరకు ప్రయోగించిన అత్యంత భారీ ఉపగ్రహమిదేనని పేర్కొన్న ఆయన, ఈ మిషన్ దేశానికి మరో మైలురాయిగా నిలిచిందన్నారు. మిగతా..2లో

## ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించిన కాంగ్రెస్ ఎంపీ..



**కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గందరగోళంలో ఉంటుందన్న బీజేపీ అధికార ప్రతినిధి**

**ఐఎన్ఎస్ అంటే 'ఐ నీడ్ కన్ఫ్యూజన్' అంటే బాగుంటుందని వ్యాఖ్య**

**రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలలో కాంగ్రెస్ గ్రూపులు ఉన్నాయన్న పూనవాలా**

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ తరపున ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలనే చర్చపై బీజేపీ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గందరగోళంలో ఉంటుందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనవాలా విమర్శించారు. మిగతా..2లో

## తిప్పలు పెడితే రాసుకోండి..
# మిత్తీతో సహా తీర్చేద్దాం




- రెండు సంవత్సరాలైతే చాలు కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని మాజీ మంత్రి హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.
- రెండేళ్ల తర్వాత గులాబీ జెండా ఎగురుతుందన్నారు.

మెదక్, డిసెంబర్ 24: సర్పంచ్ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తూ... బతుకమ్మ చీరలు ఇచ్చిన వారు ఆ చీరలు కట్టుకొని వచ్చి ఓట్లు వేయాలని కోరినట్లు

## కొత్త సర్పంచ్‌లకు తీపి కబురు..
# గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు

- సర్పంచ్‌లకు నేరుగా ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇస్తామన్న సీఎం రేవంత్
- పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు ప్రకటన
- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ
- పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి



హైదరాబాద్ : కొడంగల్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లకు తీపి కబురు చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం ఇకపై సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ప్రకటించారు. పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, మిగతా..2లో

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో
# ఆదర్శంగా తీర్చిదిద్దుతా




- విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతున్నామని
- హైదరాబాద్‌లో నాణ్యమైన చికిత్స అందిస్తామని తెలిపారు.
- అగ్రగామిగా నిలపాలని, మరిన్ని కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

హైదరాబాద్: హుస్నాబాద్‌బీ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధి

## కాలుష్యాన్ని నివారించలేకపోతే కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్స్‌పై తగ్గించవచ్చు




- దిల్లీ వాయు కాలుష్యంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18% జీఎస్టీ ఎందుకు ప్రజల ప్రాణాల కంటే పన్నులే ముఖ్యమా?

## రెండు కొత్త విమానయాన
# సంస్థలకు కేంద్రం అనుమతి

**'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో నిర్ణయం!**

- అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ విమాన సంస్థలకు జారీ
- ఇండిగో వివాదం నేపథ్యంలో కేంద్రం నిర్ణయం




ఢిల్లీ : దేశంలో మరో రెండు విమానయాన సంస్థలకు పౌరవిమానయాన శాఖ అనుమతి ఇచ్చింది. అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ విమాన సంస్థలకు జారీ చేసింది. ఇప్పటికే అనుమతి పొందిన ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విమాన సంస్థ శంఖ్ ఎయిర్ త్వరలో సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉంది. అల్ హింద్ ఎయిర్ సంస్థను కేరళకు చెందిన అల్‌హింద్ గ్రూప్ ప్రమోట్ చేస్తోంది. ఇండిగో వివాదం నేపథ్యంలో ప్రభుత్వం దేశంలో మరిన్ని విమానయాన సంస్థలను ప్రోత్సహించాలని నిర?యించింది. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నందున

## ఓలా, ఉబర్‌కు పోటీగా 'భారత్ ట్యాక్సీ'
# నో కమీషన్ లాభాలన్నీ డ్రైవర్లకే!

- వినియోగదారులకు సౌకర్యంతో పాటు డ్రైవర్లకు అదనపు ప్రయోజనాలు అందించడమే లక్ష్యమన్న అమిత్ షా
- భారత్ ట్యాక్సీ సర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు.




ఢిల్లీ : ఓలా, ఉబర్‌కు పోటీగా త్వరలోనే భారత్ ట్యాక్సీ సర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇందులో వచ్చే లాభాలను డ్రైవర్లకు పంచే విధంగా ఈ పథకాన్ని తీసుకువచ్చినట్లు వివరించారు. వినియోగదారులకు సౌకర్యంతో పాటు డ్రైవర్లకు అదనపు ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. హరియాణా పంచకులలో జరిగిన సహకారి సమ్మేళన్?లో మాట్లాడిన ఆయన ఈ మేరకు ప్రకటించారు. "కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే భారత్ ట్యాక్సీ సర్వీసును ప్రారంభించబోతున్నాం.

## వృద్ధురాలికి ఇచ్చిన మాట కోసం..
# ఇప్పటంలో పవన్ పర్యటన



- జనసేన ఆవిరాపే సభకు భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి.
- నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఆయనకు వృద్ధురాలు ఆప్యాయంగా స్వాగతం పలికారు.

తాడేపల్లి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం చేరుకున్నారు. వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు. జనసేన ఆవిరాపే సభకు మిగతా..2లో

## అడవిసోమన్‌పల్లి చెక్‌డ్యాం కూల్చివేత
# వెనుక దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అనుచరులే...

**పేల్చివేతేనని వాటర్‌మ్యాన్ రాజేంద్రసింగ్ స్పష్టం.. అయినా మౌనం ఎందుకు...?**

**ఇసుక మాఫియా కోసమే చెక్‌డ్యాం కూల్చివేత..**

**మంథని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపణలు...**



మంథని,డిసెంబర్ 24(ఆకాంక్ష) : చెక్‌డ్యాంను కూల్చివేసింది... మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అనుచరులేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. అడవిసోమన్‌పల్లి మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంను కావాలనే పేల్చివేతకు గురి చేశారని, ఈ మొత్తం వ్యవహారానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బాధ్యత వహించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మధూకర్ మాట్లాడుతూ, గతంలోనూ చెక్‌డ్యాంల నిర్మాణంపై మంథని ఎమ్మెల్యే విముఖత వ్యక్తం చేసిన విషయాలు ప్రజలకు తెలిసినవేనని గుర్తు చేశారు. అడవిసోమన్‌పల్లి చెక్‌డ్యాంను కూల్చివేత వెనుక కూడా అదే మనస్తత్వం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చెక్‌డ్యాంను సందర్శించిన అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేసిన వ్యాఖ్యలే ఈ కూల్చివేతకు ఆయనే ప్రోత్సాహం ఇచ్చినట్లు అర్థమవుతుందని విమర్శించారు. చెక్‌డ్యాంలు ఇసుక మాఫియా కోసమే నిర్మించారని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. ఎక్కడైనా చెక్‌డ్యాంలను ఇసుక కోసం నిర్మిస్తారా? నీటిని నిల్వ చేసేందుకు, మిగతా..2లో

## 'కొన్ని సవాళ్లున్నాయి

**మరోసారి చర్చించి 'విశాఖ రుషికొండ'పై నిరయం'**

- వందల కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన రుషికొండ ప్యాలెస్ నిర్మాణాలను ఎలా ఉపయోగంలోకి తేవాలని మంత్రుల చర్చ
- వినియోగానికి ముందుకు వచ్చిన టాటా సహా పలు సంస్థలు



అమరావతి : రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌ను ఎలా ఉపయోగంలోకి తేవాలన్న అంశంపై మంత్రివర్గ ఉపసంఘం మరోసారి తీవ్రంగా చర్చించింది. విశాఖలోని రుషికొండపై గత ప్రభుత్వం నిర్మించిన రాజభవనాలను వినియోగంలోకి తెచ్చే అంశంపై కూటమి ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఈ అంశంపై ఏర్పాటు చేసిన మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## అడవిసోమన్‌పల్లి చెక్‌డ్యాం కూల్చివేత వెనుక దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అనుచరులే...

భూగర్భ జలాల పెంపుకోసం కట్టడాలన్న విషయం కూడా తెలియకుండా మాట్లాడటం అవివేకమని అన్నారు. చెక్‌డ్యాంలు ఉంటేనే ఇసుక దోపిడీ ఆగుతుందని, అవి లేకపోతేనే అక్రమ ఇసుక తరలింపులకు మార్గం సుగమమవుతుందని చెప్పారు. ఈ సాదా సత్యం కూడా తెలియనట్టు మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు.గత ప్రభుత్వం దూరదృష్టితో చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చిందని పుట్ట మధూకర్ గుర్తు చేశారు. భూగర్భజలాల పెంపుతో పాటు పశువులు, పక్షులు ఇతర జలచరాలకు నీటి వనరులు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో చెక్‌డ్యాంలు నిర్మించామని తెలిపారు. మంథని ప్రాంతంలో బొక్కలవాగుపై కూడా చెక్‌డ్యాం అవసరం లేదని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం ప్రాంత ప్రజల అవసరాల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రెండు రోజుల క్రితమే వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా' రాజేంద్రసింగ్ వచ్చి చెక్‌డ్యాంను పరిశీలించి ఇది సహజంగా దెబ్బతిన్నది కాదని, ఖచ్చితంగా పేల్చివేతేనని స్పష్టం చేశారని పుట్ట మధూకర్ తెలిపారు. అంతటి నిపుణుడు స్పష్టంగా చెప్పిన తర్వాత కూడా నిజాన్ని వక్రీకరించే ప్రయత్నం చేయడం అన్యాయమన్నారు. అవగాహన లేకుండా మాట్లాడుతున్న మంథని ఎమ్మెల్యే కులం, రంగు చూసి రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.చెక్‌డ్యాం నాణ్యత సరిగా లేదని చెబుతూ విచారణకు ఆదేశించామని ఎమ్మెల్యే ప్రకటించడాన్ని కూడా పుట్ట మధూకర్ ప్రశ్నించారు. ఒకవేళ మంత్రి స్థాయిలోనే నాణ్యత లేదని ముందే ప్రకటిస్తే అధికారులు స్వతంత్రంగా నివేదిక ఇస్తారా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా అధికారులను భయపెట్టడమేనని, తమకు అనుకూలంగా నివేదిక రావాలనే ప్రయత్నంగా కనిపిస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ఒక్క రూపాయి విలువైన పని కూడా చేయలేదని పుట్ట మధూకర్ విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, మంథని ఎమ్మెల్యే తమ్ముడు మెడికల్ కాలేజీ ఉద్యోగాలను ఐదు, పది లక్షలకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఆరోపణలు చేయడం, విచారణకు ఆదేశించామని ప్రకటించడం తప్ప ప్రభుత్వం పూర్తి చేసిన పనులేమైనా ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. ఆనాడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక బంద్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు అయినా ఎందుకు అమలు చేయలేకపోయిందని నిలదీశారు. దేశమంతటా చెక్‌డ్యాంలు అవసరం అని చెబుతుంటే, చెక్‌డ్యాం వద్దనే చెప్పే ఎమ్మెల్యే ఒక్క దుద్దిళ్ల శ్రీధర్‌బాబే అని వ్యాఖ్యానించారు.చెక్‌డ్యాం కూల్చివేతపై విచారణ పేరుతో కాలయాపన చేయకుండా, తక్షణమే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహా ఆయన అనుచరులపై కేసులు నమోదు చేయాలని పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. నిజం బయట పడితే ప్రజలు తగిన తీర్పు ఇస్తారని ఆయన అన్నారు. అడవిసోమన్‌పల్లి చెక్‌డ్యాం ఘటనపై స్వతంత్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## అన్నమయ్య సంకీర్తన పోటీలు - సీఎం చేతుల మీదుగా 'తందనాన' విజేతలకు బంగారు పతకాలు

సీఎం చేతుల మీదుగా 'తందనాన' విజేతలకు బంగారు పతకాలు

12 దేశాల్లో 700పైగా కచేరీలు : అన్నమయ్య సంకీర్తనలను విశ్వవ్యాప్తం చేసేందుకు గత 42 ఏళ్లుగా కృషి చేస్తున్న అన్నమాచార్య భావనా వాహిని సంస్థను చంద్రబాబు అభినందించారు. 'తందనాన' పేరుతో అన్నమాచార్య అంతర్జాతీయ సంకీర్తనా పోటీలను శోభారాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని ప్రసంసించారు. భావితరాలకు అన్నమయ్య సంకీర్తనల మాధుర్యాన్ని అందించి, యువ కళాకారులను అత్యున్నత స్థాయిలో ప్రోత్సహిస్తున్నారని అభినందించారు. 12 దేశాల్లో 700పైగా కచేరీలు నిర్వహించారని తెలిపారు. అన్నమయ్య కీర్తనలను సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే భాషలో శోభారాజు చెప్పారన్నారు. అన్నమయ్య కీర్తనలకు ఆయన ఒక బ్రాండ్‌గా నిలుస్తున్నారని వెల్లడించారు. త్వరలోనే హైదరాబాద్‌లోని అన్నమయ్యపురంను సందర్శిస్తానని చెప్పారు. భక్తి, లోతైన తాత్విక అర్థంతో : ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కులం, మతం, తరగతి అడ్డంకులను అధిగమించి, సామాజిక దురాచారాల నిర్మూలన కోసం పాడిన సాధువు అన్నమాచార్య సంకీర్తనల వేడుక. భక్తి, లోతైన తాత్విక అర్థంతో సమృద్ధిగా ఉన్న ఆయన కూర్పులు సంగీత ప్రియులను ఒకేలా ప్రేరేపిస్తుంటాయి. "తందనాన" అనే శీర్షిక అన్నమయ్య రచనలలో తరచుగా కనిపించే పల్లవి నుంచి తీసుకున్నారు. ఇది సార్వత్రిక సామరస్యం, సోదరభావ స్ఫూర్తిని కలిగి ఉంటుంది, దైవిక దృష్టిలో అందరూ సమానమే అనే ఆయన సందేశంతో ప్రతిధ్వనిస్తుంది.

## బాహుబలి' రాకెట్ ప్రయోగం విజయవంతంపై ఇస్రోకు ఏపీ గవర్నర్, సీఎం అభినందనలు

సీఎం చంద్రబాబు నాయుడు కూడా 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందాన్ని అభినందించారు. అత్యంత భారీ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ద్వారా భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం మరింత బలోపేతమైందన్నారు. ప్రపంచ స్థాయిలో విశ్వసనీయ లాంచ్ భాగస్వామిగా భారత్‌కు మరింత గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, హెచ్‌ఆర్‌డీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా 'బాహుబలి'గా పేరుగాంచిన ఎల్వీఎం3 రాకెట్ విజయంపై శాస్త్రవేత్తలను ప్రశంసించారు. ఇది భారత వాణిజ్య ప్రయోగాల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘట్టమని అన్నారు. ఇక వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ విజయం భారత శాస్త్రీయ ప్రతిభకు నిదర్శనమని, దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతా

దిశగా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ..విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు ప్రాధాన్యమిస్తూ హుస్నాబాద్‌కు శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో పాటు గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని వెల్లడించారు. సంక్రాంతి లోపు ఏడు మండలాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రతి పౌరుడు, ప్రతి విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు చేయాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి హైదరాబాద్‌లో నాణ్యమైన చికిత్స అందిస్తామని తెలిపారు.

### గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి వివేక్

త్వరలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో యాసంగి పంటల ప్రణాళిక, ఎరువుల లభ్యతపై ముందస్తు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. నర్మేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభంతో పాటు రైతు మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. పశుసంపద అధికంగా ఉన్న హుస్నాబాద్‌ను పాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలపాలని, మరిన్ని కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విద్యుత్ తీగలు వేలాడకుండా అదనపు పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, జనవరి 15 లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అకాడమిక్ ఇయర్ ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, రాత్రి వేళ స్కూల్ ప్రహరీ లోకి ప్రవేశించి మద్యం సేవిస్తే రౌడీషీట్ తెరవాలని పోలీసులను ఆదేశించారు.

## కొత్త సర్పంచ్‌లకు తీపి కబురు.. గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు

చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నిధులు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల జోక్యం లేకుండా నేరుగా గ్రామ పంచాయతీలకు అందుతాయని సీఎం స్పష్టం చేశారు. దీని ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. తన రాజకీయ ప్రయాణంలో కొడంగల్ ప్రజల సహకారాన్ని గుర్తు చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, "2009 నుంచి మీరు నన్ను మీ భుజాలపై మోశారు. మీ నమ్మకమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది" అని అన్నారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. గ్రామాల్లో వివక్ష లేకుండా పాలన సాగాలని, పార్టీలు-పంతాలు పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సీఎం కోరారు. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం ముందుకు సాగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గ్రామాలే దేశానికి వెన్నెముక అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## తిప్పలు పెడితే రాసుకోండి.. మిత్తీతో సహా తీర్చేద్దాం

మాజీ మంత్రి హరీష్ అన్నారు. బుధవారం నాడు.. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులను హరీష్ రావు సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండాయిజం చేసి పైసలు, సారా పంచి పోలీసులను పెట్టి కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించుకున్నారని ఆరోపించారు. ఈ ఎన్నిల్లో 4 వేలు మంది బీఆర్ఎస్ సర్పంచులు గెలుపొందారని తెలిపారు. బిడ్డా రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీ ఒక ఉద్యమ పార్టీ అని.. ఆ పార్టీ గుండెలో నుంచి 4 వేల మంది సర్పంచులు మొలకెత్తారన్నారు. ఇప్పుడు ఎంపీటీసీ, జెడ్పీటీసి ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని వ్యాఖ్యలు చేశారు. రెండు సంవత్సరాలైతే చాలు కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్.. చెత్తను తీసేందుకు ట్రాక్టర్ పెట్టారని.. వీధి వీధినా లైట్లు పెట్టారని తెలిపారు. రెండు సంవత్సరాల తర్వాత గులాబీ జెండా ఎగురుతుందన్నారు. ఎవరన్నా తిప్పలు పెడితే రాసి పెట్టుకోండి మన గవర్నమెంట్ వచ్చాక మిత్తితో తీర్చేద్దామంటూ కొత్త సర్పంచులతో మాజీ మంత్రి అన్నారు. రైతుబంధు సగం సగం ఇచ్చారని.. బోనస్ బోనాల మిచ్చిండు యాసంగి ఎగ్గొట్టిండు అంటూ కామెంట్స్ చేశారు. బతుకమ్మ చీరలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సగం మందికి ఇచ్చి సగం మందికి ఎగొట్టారని అన్నారు. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం పిల్లలకు స్కాలర్షిప్స్ ఇచ్చారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ ఆడితే ప్రజలకు ఏం వస్తుందని..

## 'కొన్ని సవాళ్లున్నాయి - మరోసారి చర్చించి 'విశాఖ రుషికొండ'పై నిరయం'

మొదటి పేజీ తరువాయి

కేబినెట్ సబ్ కమిటీ ఆ ప్యాలెస్?లను వీలైనంత త్వరగా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఆ క్రమంలో కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయని వాటిని అధిగమించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆతిథ్య కేంద్రాలుగా మార్చేందుకు యోచన : సచివాలయంలో రెండోబ్లాక్?లో మంత్రివర్గ ఉపసంఘం మూడో సారి సమావేశమైంది. ఇందులో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, పాల్గొనగా, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్? విధానంలో పాల్గొన్నారు. పర్యాటక శాఖ స్పెషల్? చీఫ్? సెక్రటరీ అజయ్? జైన్?, టూరిజం ఎండీ ఆమ్రపాలి, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు. రుషికొండ ప్యాలెస్?ను ఆతిథ్య కేంద్రాలుగా మార్చేందుకు టాటా గ్రూప్? సహా పలు ప్రముఖ సంస్థలు ముందుకు రాగా ఎవరికి అప్పగించాలనే అంశంపై చర్చించారు.

### విశాఖ రుషికొండ ప్యాలెస్ వినియోగంపై కేబినెట్ సబ్‌కమిటీ భేటీ

వాటి నిర్మాణాలపై ప్రత్యేక చర్చ : ఆతిథ్య కేంద్రాలు, రెస్టారెంట్లు, కన్వెన్షన్ సెంటర్లు, ఫంక్షన్ హాళ్లుగా వినియోగానికి సంస్థలు డీపీఆర్



ఇవ్వగా వాటిపై సమగ్ర విశ్లేషణలు జరిపారు. ప్రస్తుతం ఉన్న ప్యాలెస్?లు రాజభవనాలు కావడంతో పర్యాటకుల కోసం ప్రత్యేకంగా 60 వేల చదరపు అడుగుల్లో అదనంగా గదులు నిర్మిస్తే తీసుకునేందుకు సిద్ధమని పలు సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేయగా వాటి నిర్మాణాలపై ప్రత్యేకంగా చర్చించారు. రుషికొండ భవనాల కింద ఉన్న ప్రాంతంలో 9 ఎకరాల్లోని 7 ఎకరాల్లో భవనాల నిర్మాణాలు సాధ్యపడదని అధికారులు తాజాగా తేల్చారు. 7 ఎకరాలు సీఆర్?జెడ్? పరిధిలోకి వస్తాయని, నిర్మాణాలు చేసేందుకు నిబంధనలు ఒప్పుకోవని తేల్చారు. చర్యలపై కేబినెట్?కు నివేదిక : మిగిలిన 2 ఎకరాలు సరిపోని కారణంగా రుషికొండ సమీపంలోనే అదనంగా భూముల లభ్యతపై దృష్టి సారించాలని అధికారులను మంత్రి వర్గ ఉపసంఘం ఆదేశించింది. రెండు రోజుల్లో మరో సారి సమావేశమై భూముల లభ్యత సహా ప్యాలెస్?లపై అదనపు భవంతుల నిర్మాణాల అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. ఎవరికి భవనాలు అప్పగించాలనే అంశంపైనా సుదీర్ఘంగా చర్చించనున్నారు. అనంతరం ప్రభుత్వ పరంగా తీసుకువాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి వచ్చే కేబినెట్?కు నివేదిక ఇవ్వాలని నిర?యించారు. గత ప్రభుత్వం విధానాలతో ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లగా, వాటిని వినియోగంలోకి తీసుకురావడం తలనొప్పిగా మారిందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ప్రజలకు ఉపయోగపడటం అదే సమయంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా త్వరలోనే నిర?యం తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ తెలిపారు. 'ఆతిథ్యరంగంలోని పెద్ద సంస్థలు ఈ నిర్మాణాల వినియోగానికి ముందుకు వచ్చాయి. ఆతిథ్యరంగం నిర్వహణ కోసం పెద్ద సంస్థలు అదనపు స్థలం కోరాయి. రుషికొండ దిగువనే 9 ఎకరాలు గుర్తించాం కానీ అందులో 7 ఎకరాలు సీఆర్?జెడ్? నిబంధనల కిందకు వస్తుంది. నిర్మాణాలు చేయడానికి లేదు. ఈ తరుణంలో తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై త్వరలోనే మరోసారి చర్చించి నిర?యం తీసుకుంటాం.' - మంత్రులు పయ్యావుల కేశవ్?, కందుల దుర్గేష్? విశాఖలోని రుషికొండ భవనాలను పర్యాటక ప్రాంతంగా, అదుతే ఆతిథ్య కేంద్రాలుగా, పర్యాటక ప్రాంతంగా, విలాసవంతమైన బీచ్ విల్లాలుగా చక్కని మ్యూజియంతో అలరారేలా తిరిగి తీర్చిదిద్దేందుకు ప్రముఖ హోటల్, హాస్పిటాలిటీ సంస్థలు ప్రభుత్వానికి గతంలోనే ప్రతిపాదనలు సమర్పించిన సంగతి తలిసిందే.

## ఓలా, ఉబర్‌కు పోటీగా 'భారత్ ట్యాక్సీ'- నో కమీషన్ లాభాలన్నీ డ్రైవర్లకే!

మొదటి పేజీ తరువాయి

ఇందులో వచ్చే లాభమంతా డ్రైవర్లకే దక్కుతుంది. దీంతో అటు వినియోగదారులకు సౌకర్యంతో పాటు డ్రైవర్లకు ఆదాయం పెరుగుతుంది" అని ఆయన అన్నారు. ఈ సహకార్ ట్యాక్సీ గురించి గతంలోనే కేంద్ర సహకార మంత్రి అమిత్ షా ప్రకటించారు. సహకార సంఘాల మాదిరిగా ఇది పనిచేస్తుందని, ఇందులో నమోదు చేసుకున్న డ్రైవర్లకు మేలు చేకూరుతుందని అప్పట్లో చెప్పారు. టూవీలర్, ఆటోలు, ఫోర్ వీలర్లు సహకార్ ట్యాక్సీలో భాగంగా సేవలందిస్తాయని వివరించారు. ఇందులోని లాభాలన్నీ ఏ ఒక్క కంపెనీకో పరిమితం కాకుండా డ్రైవర్లకు లబ్ధి చేకూరుతుందని మంత్రి అన్నారు. మరోవైపు యాప్ ఆధారిత ట్యాక్సీ సర్వీసులపై కొన్ని సంవత్సరాలుగా వినియోగదారుల నుంచి అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధరలు, క్యాన్సిలేషన్లతో పాటు తమ ఆదాయం నుంచి కంపెనీలు 25 శాతం వరకు కమీషన్ తీసుకోవడంపై డ్రైవర్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటికీ చెక్ పెట్టేలా కేంద్రం భారత్ ట్యాక్సీని తీసుకొస్తోంది. ఇందులో నమోదు చేసుకున్న ట్యాక్సీ డ్రైవర్లు ఎలాంటి కమీషన్ చెల్లించాల్సిన అవసరం లేకుండా కేవలం మెంబర్‌షిప్ కింద స్వల్ప మొత్తం ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. కాగా, ఇప్పటికే ప్రైవేటు సంస్థలను సవాల్ చేసేలా ఈ సహకార ట్యాక్సీని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ అభివృద్ధి చేసింది. పైలట్ ప్రాతిపదికన దిల్లీలో తొలుత 650 మంది సొంతవాహనాలు కలిగిన డ్రైవర్లు ఈ సేవలను ప్రారంభించారు. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే ఆ తర్వాత దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. 2026 మార్చి నాటికి మెట్రో నగరాల్లో ఈ భారత్ ట్యాక్సీ సేవలు అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2030 నాటికి లక్ష మంది డ్రైవర్లను ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం చేయాలని అంచనా వేస్తోంది. 2025 జూన్‌లో ఏర్పాటు చేసిన సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ కింద ఈ ట్యాక్సీ సేవలు అందనున్నాయి. ఈ సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్‌లో గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (అమూల్), ఇఫ్కో, క్రిబ్కో, నాఫెడ్, ఎన్‌డీడీబీ, ఎన్‌సీఈఎల్, ఎన్‌సీడీసీ, నాబార్డ్‌లు ప్రమోటర్లుగా ఉన్నాయి. ఈ సంస్థ బోర్డులో ఇద్దరు డ్రైవర్లకు ప్రాతినిధ్యం ఉంటుంది. ఓలా, ఉబర్, ర్యాపిడో మాదిరి కార్లు, ఆటోలు, బైక్‌ల ద్వారా ప్రయాణాల కోసం బుక్ చేసుకునే వీలును ఇది కల్పిస్తుంది. గుజరాత్‌లోనూ డ్రైవర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోందని సహకార్ ట్యాక్సీ కో-ఆపరేటివ్ లిమిటెడ్ ఛైర్మన్ జయేన్ మెహతా వెల్లడించారు. భారత్ ట్యాక్సీ



యాప్‌లో ఇప్పటి వరకు 51,000 మంది డ్రైవర్లు నమోదైనట్లు తెలిపారు. యాప్‌ను సులువుగా వాడే వీలు, రుసుముల్లో పారదర్శకత, వాహన ట్రాకింగ్, బహుళ బాషల్లో వివరాల లభ్యత, నిరంతర వినియోగదారు సేవలు, భద్రతకు ప్రాధాన్యం లాంటి ప్రత్యేకతలు భారత్ ట్యాక్సీ యాప్‌లో ఉన్నాయని వివరించారు. సున్నా కమీషన్ విధానం ద్వారా డ్రైవర్లు ప్రతి ఒక్క రైడ్‌పై పూర్తి ఛార్జీని ఆదాయంగా పొందుతారు. ఇంకా సహకార సంఘానికి వచ్చే లాభాలను కూడా డ్రైవర్లకు నేరుగా పంచుతారు.

## కాలుష్యాన్ని నివారించలేకపోతే- కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్స్‌పై తగ్గించవచ్చు కదా?

మొదటి పేజీ తరువాయి



ఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలోని నెలకొన్న అత్యవసర వాయుకాలుష్య పరిస్థితులపై దిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. 'మనం రోజుకు సగటున 21వేల సార్లు శ్వాస తీసుకుంటాం. ఈ విషపూరిత వాయువులు పీల్చడం వల్ల కలిగే నష్టాన్ని ఒకసారి అంచనా వేయండి. దేశరాజధాని నగరంలో గాలి నాణ్యత ఇంత దారుణంగా పడిపోయిన తరుణంలో కూడా ఎయిర్? ప్యూరిఫైయర్లపై ఇంకా 18 శాతం జీఎస్టీని ఎందుకు వసూలు చేస్తున్నారు' అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రస్తుతమున్న తీవ్ర వాయుకాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎయిర్? ప్యూరిఫైయర్లను 'వైద్య పరికరాలు'గా గుర్తించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై చీఫ్? జస్టిస్? దేవేంద్ర కుమార్? ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్? రావు గెడెలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

### ప్రజలు మరణించిన తరువాత స్పందిస్తారా?

అయితే ఈ అంశంపై స్పందించేందుకు కేంద్ర ప్రభుత్వం మరింత సమయం కోరగా, దిల్లీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "సమయం అంటే ఎప్పుడు? వేల సంఖ్యల ప్రజలు చనిపోయిన తర్వాత స్పందిస్తారా? నగరంలోని ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత మీపై ఉంది. కానీ మీరు అందులో పూర్తిగా విఫలమయ్యారు. కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్లనైనా అందుబాటులోకి తీసుకురావడం కనీస బాధ్యత కాదా?" అని ధర్మాసనం ప్రశ్నించింది. అవసరమైతే జాతీయ భద్రతా చట్టం (ఎన్?ఎస్?ఏ) కింద తాత్కాలిక పన్ను మినహాయింపు ఎందుకు ఇవ్వకూడదు? అని ధర్మాసనం పేర్కొంది. దీనిపై కేంద్రం తన ప్రతిపాదనలను ఈ రోజే కోర్టుకు వివరాలించాలని ఆదేశించింది.

### పిటిషనర్ వాదన ఇదే!

అడ్వకేట్ కపిల్ మదన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. దిల్లీ వాయుకాలుష్యంతో మగ్గిపోతున్న ఈ తరుణంలో ఎయిర్? ప్యూరిఫైయర్లు ఇకపై విలాస వస్తువులు కాదు, కేవలం ప్రాణాలు కాపాడే అత్యవసర పరికరాలు అని అందులో పేర్కొన్నారు. అయితే వీటిపై జీఎస్టీ 18 శాతం ఉండడం వల్ల అవి సామాన్యులకు భారంగా మారాయని అన్నారు. 2020లో కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, శ్వాసకోశ సంబంధిత సమస్యలను నివారించే ఈ పరికరాలను వైద్య పరికరాలుగా గుర్తించి, వాటిపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కోరారు.

### ప్రస్తుతం 4వ దశలో దిల్లీ

సెంట్రల్? పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం, ప్రస్తుతం దిల్లీ కాలుష్యం జీఆర్?ఏపీ నాలుగో దశలో ఉంది. అయితే బుధవారం కాస్త గాలి నాణ్యత మెరుగుపడింది. సింపుల్?గా చెప్పాలంటే, సీపీసీబీ డేటా ప్రకారం, గాలి నాణ్యత సూచిక (ఏక్యూఐ) మంగళవారం 415గా ఉండగా, బుధవారం ఉదయం అది 336గా నమోదైంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం ఏక్యూఐ 101 నుంచి 200 మధ్య ఉంటే గాలి నాణ్యత మోస్తరుగా ఉందని పరిగణిస్తారు. ఏక్యూఐ 201 నుంచి 300 మధ్య ఉంటే గాలి నాణ్యత 'పేలవంగా' ఉందని అర్థం. ఏక్యూఐ 301 నుంచి 400 మధ్య ఉంటే గాలి నాణ్యత 'చాలా పేలవంగా' ఉందని అర్థం. ఒకవేళ ఏక్యూఐ 400 దాటితే, గాలి నాణ్యత 'తీవ్రంగా తగ్గిపోయింది' అని భావిస్తారు. ఏక్యూఐ 450 దాటితే గాలి నాణ్యత అతితీవ్రంగా దెబ్బతిందనే నిర్ధరణకు వస్తారు. 500 లేదా అంతకంటే ఎక్కువ ఏక్యూఐ నమోదైతే చాలా ప్రమాదకర స్థాయికి గాలి నాణ్యత పడిపోయిందని పరిగణిస్తారు. వాస్తవానికి దిల్లీ కాలుష్యాన్ని నివారించేందుకు గ్రేడెడ్ రెస్పాన్స్? యాక్షన్ ప్లాన్? (జీఆర్?ఏపీ)కు చెందిన స్టేజ్?-4 కాలుష్య నియంత్రణ మార్గదర్శకాలను కొద్ది రోజుల క్రితం అమల్లోకి తెచ్చారు. ఇందులో భాగంగా నిర్మాణ పనులు, భవనాల కూల్చివేత పనులను తాత్కాలికంగా ఆపేశారు. స్టోన్ క్రషర్లు, మైనింగ్ యూనిట్లు, వాటి అనుబంధ రంగాల కార్యకలాపాలను కూడా మూసివేయాలని ఆదేశించారు. అంతేకాదు దిల్లీలోని ప్రధాన రోడ్లపై కార్లు, ట్రాలీలు, నాలుగు చక్రాల వాణిజ్య వాహనాల రాకపోకలపై ఉన్న ఆంక్షలను మరింత కఠినతరం చేశారు.

## పీయూష్ గోయల్‌తో పళనిస్వామి భేటీ

మొదటి పేజీ తరువాయి

రెండు కొత్త విమానయాన సంస్థలకు కేంద్రం అనుమతి- 'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో నిర్ణయం!

మరిన్ని విమానయాన సంస్థలు ఉండాలని భావిస్తోంది. "భారత గగనతలంలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్న కొత్త ఎయిర్‌లైన్‌ల బృందాలు శంఖ్ ఎయిర్, అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్‌తో గడచిన వారం రోజులుగా సమావేశం కావడం సంతోషంగా ఉంది. శంఖ్ ఎయిర్ ఇప్పటికే మంత్రిత్వ శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందగా తాజాగా అల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ ఈ వారం ఎన్.ఓ.సి లను పొందాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వ విధానాల వల్ల భారతీయ విమానయాన రంగం ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న మార్కెట్లలో ఒకటిగా మారుతుంది. %ఉడాన్% పథకం వంటి కార్యక్రమాల ఫలితంగా స్టార్ ఎయిర్, ఇండియా వన్ ఎయిర్?, ఫ్లై 91 వంటి చిన్న విమానయాన సంస్థలు దేశంలో ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడంలో కీలక భూమిక పోషిస్తున్నాయి. ఈ రంగంలో ఇంకా విస్తృత వృద్ధికి అవకాశాలను స్పష్టం చేస్తున్నాయి. మరిన్ని ఎయిర్‌లైన్‌లను ప్రోత్సహించడమే మా లక్ష్యం."

రామ్మోహన్ నాయుడు, పౌర విమానయాన శాఖ మంత్రి

2026 తొలి త్రైమాసికం నాటికి శంఖ్ ఎయిర్ కార్యకలాపాలు

కాగా, కేంద్రం నుంచి అనుమతులు పొందిన శంఖ్ ఎయిర్ 2026 తొలి త్రైమాసికం నాటికి కార్యకలాపాలు ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తోంది. తమ విమానాలు ప్రస్తుతం సాంకేతిక తనిఖీలు జరుగుతున్నాయని, త్వరలోనే డెలివరీ అవుతాయని ఆ సంస్థ ప్రకటనలో తెలిపింది. వచ్చే మూడేళ్లలో విమానాల సంఖ్యను 20-25కు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మరోవైపు అనేక ఎయిర్?లైన్లు ఎన్?ఓసీలను పొందినా కార్యకలాపాల దశకు చేరుకోలేదని నిపుణులు చెబుతున్నారు. అధిక ఇంధన ధరలు, మార్కెట్?లో పోటీ నేపథ్యంలో చాలా మంది వెనుకంజ వేసినట్లు గుర్తు చేస్తున్నారు.

ఇండిగో సంక్షోభంతో కొత్త కంపెనీలకు అనుమతులు

డిసెంబరు 2 నుంచి దేశవ్యాప్తంగా వందలాది ఇండిగో విమానాలు రద్దయ్యాయి. అనేక రోజుల పాటు ఈ సంక్షోభం కొనసాగింది. ఈ క్రమంలో ప్రయాణికులు ఎయిర్ పోర్టుల్లో తీవ్ర ఇబ్బంది పడ్డారు. అలాగే చాలా మంది ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇదే అంశం పార్లమెంట్?ను సైతం కుదిపేసింది. దీంతో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వివరణ ఇచ్చారు. అయితే, భారత్‌లో గత కొన్నేళ్లలో విమానాశ్రయాలతో పాటు విమాన సర్వీసుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. కానీ విమానయాన సంస్థల సంఖ్య అంతగా పెరగలేదు. ప్రస్తుతం దేశంలో 9 షెడ్యూల్డ్ క్యారియర్స్ ఉన్నాయి. ఇండిగో, ఎయిరిండియా గ్రూప్ కలిసి దేశంలో 90 శాతం మార్కెట్ షేర్‌ను కలిగి ఉన్నాయి. అంటే 2 పెద్ద కంపెనీలే ఈ రంగాన్ని ఏలుతున్నాయి. ఈ క్రమంలోనే దేశంలో మరిన్ని విమానయాన సంస్థలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిరయించింది.

## ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించిన కాంగ్రెస్ ఎంపీ..

మొదటి పేజీ తరువాయి

ఐఎన్‌ఎస్ అంటే సాధారణంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అని కానీ ఈ పేరు కంటే 'ఐ నీడ్ కన్సూ్యజన్' అనే పేరు ఆ పార్టీకి బాగా సరిపోతుందని ఎద్దేవా చేశారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో ముఠా రాజకీయాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా షెహజాద్ పూనవాలా పలు అంశాలను ఉదహరించారు. రాజస్థాన్‌లో సచిన్ పైలట్, అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతిభా సింగ్, సుఖ్విందర్ సింగ్ సఖు, కర?టకలో డీ.కే. శివకుమార్, సిద్ధరామయ్య ఇలా నేతల మధ్య గ్రూపులు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో రాహుల్ కాంగ్రెస్, ప్రియాంక కాంగ్రెస్ వర్గాలుగా చీలిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రకటనలు రాహుల్ గాంధీపై విశ్వాసం లేనట్లుగా స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. కొన్నిసార్లు శశిథరూర్, రాహుల్ గాంధీ ప్రకటనలతో విభేదిస్తారని, ఇమ్రాన్ మసూద్ ప్రియాంక గాంధీని ప్రధానమంత్రిగా ప్రతిపాదిస్తారని, ఆ తర్వాత వివరణ ఇస్తుంటారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నుంచి బహిష్కరించబడిన మహమ్మద్



మోక్విమ్ కూడా రాహుల్ గాంధీ నాయకత్వ సామర్థ్యాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీకి పార్టీలో మరింత కీలక పాత్ర ఇవ్వాలని ఆయన సూచించారని గుర్తు చేశారు.ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి కావాలనే వ్యాఖ్యలకు రాబర్ట్ వాద్రా కూడా మద్దతు పలికారని, ఇది కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత సంక్షోభాన్ని వెల్లడిస్తోందని పూనవాలా అన్నారు. రాహుల్ గాంధీ సామర్థ్యంపై రాబర్ట్ వాద్రాకు నమ్మకం లేనట్లుగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీకి ప్రజల్లోనే కాదు, సొంత పార్టీలో కూడా నమ్మకం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబ పార్టీ అని ఆయన విమర్శించారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ కూడా ఈ అంశంపై స్పందించారు. లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో తేజ్ ప్రతాప్ యాదవ్, తేజస్వి యాదవ్ మధ్య విభేదాలు ఉన్నట్లే, కాంగ్రెస్‌లో రాహుల్, ప్రియాంక మధ్య విభేదాలు తలెత్తాయని అన్నారు. ప్రధానమంత్రి కావాలనే కలలు కనే హక్కు అందరికీ ఉంటుందని ఆయన అన్నారు. బీజేపీలో ఎవరైనా ప్రధానమంత్రి కావొచ్చని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రియాంక గాంధీ ప్రధాని కావాలని కలలు కనే హక్కు రాబర్ట్ వాద్రాకు ఉందని, కానీ రాబోయే 50 ఏళ్లు బీజేపీయే అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రియాంక గాంధీని ఎంపిక చేయాలని ఆ పార్టీ ఎంపీ ఇమ్రాన్ మసూద్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాబర్ట్ వాద్రా కూడా స్పందించారు. ప్రియాంక ప్రధాని కావాలని చాలాచోట్ల నుంచి డిమాండ్లు వస్తున్నాయని, తాను కూడా రాజకీయాల్లోకి రావాలని అందరూ కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రియాంక దృష్టి ప్రజా సమస్యలపైనే ఉందని ఆయన అన్నారు.

# సంపాదకీయం

## కమల సరోవరంపై మోదీ సూర్యుడు

ఈ నెల 10వ తేదీన తెలంగాణ బీజేపీ ఎంపీలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశమయ్యారు. వచ్చీ రాగానే ఆయన అత్యంత ఆగ్రహంతో మాట్లాడారు. ఎంపీల గుండెలు బిక్కుబిక్కుమన్నాయి. ఎంపీల్లో ప్రతి ఒక్కరికీ తగిలే విధంగా మోదీ తీవ్రంగా మందలించారు. '1984 లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బీజేపీకి కేవలం రెండే సీట్లు లభించాయి. గుజరాత్ లోని మెహసానా సీటు నుంచి ఏకే పాటిల్ ఎన్నికయ్యారు. హనుమకొండ సీటు నుంచి జంగారెడ్డి గెలిచారు. నాడు రాజీవ్‌గాంధీ బీజేపీని హమ్ దో, హమారే దో అని ఎద్దేవా చేశారు. ఇవాళ గుజరాత్‌లో బీజేపీ పరిస్థితి ఎలా ఉన్నది, తెలంగాణలో పరిస్థితి ఎలా ఉన్నది?' అని ఆయన ప్రశ్నించారు. ఆయన మాటలకు ఎవరికీ నోరు పెగల్లేదు. 'మీ కంటే ఒవైసీ బెటర్' అని మోదీ నిష్ఠూరమాడడం అన్నిటి కంటే అవమానకరమని ఒక ఎంపీ అన్నారు. తెలంగాణ ఎంపీలను మోదీ ఎందుకు టార్గెట్ చేశారు? ఎంపీలకు మోదీ క్లాస్ తీసుకునేందుకు అయిదు రోజుల ముందు పార్టీ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ హైదరాబాద్ వెళ్లి వచ్చారు. పార్టీలో అంతర్గత వ్యవహారాల గురించి మాట్లాడుతున్న నేతలను ఆయన తీవ్రంగా మందలించారు. 'ఉంటే ఉండండి. పోతే పోండి' అని ఆయన హెచ్చరించారు. బహుశా సంతోష్ ద్వారా నివేదిక అందిన తర్వాతే మోదీ ఇలా విరుచుకుపడ్డట్లు సమాచారం మోదీ అంతటితో ఆగలేదు. పార్లమెంటు సమావేశాలు ముగిసేందుకు రెండు రోజుల ముందు బీఆర్ఎస్ ఎంపీలను పిలిచి మాట్లాడారు. ఆయన పిలిపించి మాట్లాడారా, లేక వారే కలుసుకునే ప్రయత్నం చేశారా అన్నది స్పష్టంగా తెలియదు. కరీంనగర్, వరంగల్ సమస్యల గురించి మాట్లాడేందుకు మంత్రుల ద్వారా అపాయింట్‌మెంట్ కోరితే మోదీ వెంటనే పిలిపించారని బీఆర్ఎస్ ఎంపీ ఒకరు చెప్పారు. విచిత్రమేమంటే మోదీ ఈ సమావేశంలో కేసీఆర్ ఆరోగ్యం గురించి ఆరా తీశారు. తాను ఏదో సోషల్ మీడియాలో చూశానని, కేసీఆర్ బాగా బరువు తగ్గినట్లు కనపడ్డా కోలుకుంటున్నట్లు తెలిసిందని మోదీ వారికి చెప్పారు. కేసీఆర్ కోలుకోవడం చాలా మంచి పరిణామం అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించినట్లు తెలిసింది. కేసీఆర్ గురించి మోదీ మాట్లాడిన మరో మూడు రోజులకు కేసీఆర్ అనూహ్యంగా మీడియా ముందుకు వచ్చారు. తన ఆరోగ్యంపై వస్తున్న పుకార్లు అన్నిటినీ తుత్తునియలు చేస్తూ దాదాపు గంటన్నరకు పైగా తన ఒరిజినల్ శైలిలో కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. దీనితో ఇంతకాలం స్తబ్దంగా ఉన్న బీఆర్ఎస్ కేడర్ చాలా ఉత్సాహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన ఏ విషయాలు ప్రస్తావించారు, అన్నీ నిజాలే మాట్లాడారా అన్నది ప్రశ్న కాదు. మళ్లీ విజృంభిస్తానని కేసీఆర్ చెప్పడం చర్చనీయాంశమైంది. జూబిలీహిల్స్ ఓటమి తర్వాత క్రుంగిపోయిన పార్టీకి మరోసారి ఆశలు రేకెత్తాయి. తెలంగాణకు బీఎల్ సంతోష్ వెళ్లిరావడం, మోదీ తమ పార్టీ ఎంపీలను విమర్శించడం, బీఆర్ఎస్ ఎంపీలను పిలిచి మాట్లాడడం, ఆ తర్వాత కేసీఆర్ రంగప్రవేశం చేయడం... ఈ నాలుగు ఘటనలకు ఏమైనా అంతస్సంబంధం ఉన్నదా? అంతకు ముందే తెరవెనుక ఇంకా ఏమైనా పరిణామాలు జరిగాయా? ఏమైనా ఒక విషయం మాత్రం స్పష్టం: మోదీ పూర్తిగా తెలంగాణపై దృష్టి కేంద్రీకరించారు. ఒకవైపు వచ్చే ఏడాది ప్రథమార్థంలో పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి ఎన్నికలు జరగాల్సి ఉండగా, తెలంగాణపై మోదీ ఎందుకు దృష్టి కేంద్రీకరిస్తున్నారు? పక్కనే ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పరస్పర వ్యతిరేక విమర్శలు గుప్పించుకుంటుండగా, ఆ రాష్టాన్ని వదిలి తెలంగాణను పట్టించుకోవాల్సిన తక్షణ అవసరం ఏమున్నది? తెలంగాణలో రేవంత్‌రెడ్డి రోజురోజుకూ బలోపేతం కావడం, కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా ఆయన అన్ని విధాలా అండదండలివ్వడం మోదీ దృష్టికి వచ్చే ఉంటుంది. తెలంగాణ బీజేపీ నేతలు పరస్పరం ఘర్షించుకోవడం, స్థానిక పార్టీ అధ్యక్షుడు రామచందర్‌రావుపై ఆధిపత్యం చలాయించే ప్రయత్నం చేయడం మొదలైన వాటిని మోదీ హర్షించడం లేదు. కేసీఆర్ ఆరోగ్యం గురించి చాలా మందికి తెలియని సమాచారం మోదీకి ఉన్నప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో జరిగే పరిణామాలు, రేవంత్‌రెడ్డి ఎదుగుతున్న తీరు ఆయన గమనించకుండా ఉంటారా? అయితే మోదీ తదుపరి ఎత్తుగడ ఏమిటో ఎవరు అంచనా వేయగలరు? మోదీ గురి ఎక్కడో ఉన్నట్లు కనిపించినా అది ఎక్కడ తగులుతుందో ఆయనకు మాత్రమే తెలుసు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానానికి ఇలాంటి పరిణామాలు పట్టకపోవచ్చు కానీ రేవంత్‌రెడ్డి మాత్రం అంచనా వేయకుండా ఉంటారా? ఈ పరిణామాలన్నిటి వెనుక ఒక విషయం స్పష్టమవుతోంది. కేంద్ర ప్రభుత్వంలోనే కాదు, భారతీయ జనతా పార్టీలో కూడా కర్త, కర్మ, క్రియ నరేంద్రమోదీ యే, సందేహం లేదు. ఆయనే అన్నీ. మోదీయే పార్టీ అధ్యక్షుడు, దేశ ప్రధానమంత్రి కూడా. బీజేపీలో సాధారణంగా పార్టీ జాతీయ అధ్యక్షుడి స్థానంలో ఉన్నవారు పార్టీ వ్యవహారాలను నిర్వహిస్తూ పార్టీ అంతర్గత సమావేశాల్లో కీలక నాయకులతో చర్చించి వ్యూహరచన చేసేవారు. లాల్ కృష్ణ ఆడ్వాణీ, అటల్‌బిహారీ వాజపేయి, మురళీమనోహర్ జోషి, కుశాభావు థాక్రే, జానా కృష్ణమూర్తి, వెంకయ్యనాయుడు, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి వంటి హేమాహేమీలు పార్టీ అధ్యక్షులుగా ఉన్నంతవరకూ బీజేపీ కార్యాలయంలో ఒక రకమైన ప్రజాస్వామిక రాజకీయ వాతావరణం ఉండేది. వెంకయ్యనాయుడు పార్టీకి, ప్రభుత్వానికీ మధ్య వారధిలా ఉంటూ పార్టీని నిర్వహించేవారు. చాలా మంది కేంద్రమంత్రులు పార్టీ కార్యాలయానికి తమ శాఖలో తీసుకుంటున్న నిర్ణయాల గురించి తెలియజేసేవారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుల నియామకంలో జాతీయ అధ్యక్షులే నిర్ణయం తీసుకునేవారు. 'ఒక చేతిలో ఎన్డీఏ ఎజెండా, మరో చేతిలో బీజేపీ జెండా' ఇత్యాది నినాదాలను వెంకయ్యే రూపొందించేవారు.

# నేరగాళ్లపై బ్రహ్మాస్త్రం... బ్లాక్ చెయిన్!




డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు, డేటా ఉల్లంఘనలు పెద్ద సవాలుగా మారాయి. ఇలాంటి నేరాలపై బ్లాక్ చెయిన్ సాంకేతిక పరిజ్ఞానం శక్తిమంతమైన ఆయుధంగా పనిచేస్తుంది. మొదట్లో క్రిప్టో కరెన్సీలకు ఉపకరించిన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఇప్పుడు పలు రంగాలకు విస్తరిస్తోంది. ఇందులో ఒకసారి డేటాను నమోదు చేసిన తరవాత మార్చడం కుదరదు. పారదర్శకత, భద్రత అధికం. కాబట్టి పోలీసులు, సైబర్ భద్రతకు సమర్థంగా తోడ్పడనుంది. లావాదేవీలను అనేక కంప్యూటర్ వ్యవస్థలలో నమోదు చేసి భద్రపరిచే సురక్షిత భాగస్వామ్య డిజిటల్ లెడ్జరే బ్లాక్ చెయిన్. ప్రతి లావాదేవీ (బ్లాక్) ఎప్పుడు జరిగిందో కచ్చితంగా నమోదు చేస్తారు. అన్ని బ్లాకులు కాలానుగతంగా, ఒక గొలుసు(చెయిన్)లా అనుసంధానమవుతాయి. ఈ సమాచారం అనేక కంప్యూటర్ నెట్‌వర్కులలో పంపిణీ అవుతుంది. డేటా లేదా బ్లాకులో ఏ మార్పునకైనా భాగస్వాములందరి ఏకాభిప్రాయం తప్పనిసరి. పూర్తి పారదర్శకంగా, వికేంద్రీకృతంగా పనిచేసేది పబ్లిక్ బ్లాక్ చెయిన్. ఏదో ఒక సంస్థ అధీనంలో ఉండేది- ప్రైవేటు బ్లాక్ చెయిన్. పలు సంస్థలు కలిసి నిర్వహించేది- కన్సార్షియం బ్లాక్ చెయిన్. పబ్లిక్, ప్రైవేట్ బ్లాక్ చెయిన్లు కలగలిస్తే హైబ్రిడ్ బ్లాక్ చెయిన్ అవుతుంది.

నిరంతర నిఘాకు అమోఘ సాధనం

డేటాపై నిరంతరం నిఘా వేసి అనుమానాస్పద లావాదేవీలను చప్పున పసిగట్టడం ఈ సాంకేతికతతో వీలవుతుంది. నేర ముఠాల కార్యకలాపాలను, నెట్‌వర్కులను, డార్క్‌వెబ్‌ను కనిపెట్టడానికి ఉపకరిస్తుంది. ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌తో బ్లాక్ చెయిన్‌ను అనుసంధానించి నగదు అక్రమ చలామణీని ఇట్టే పట్టేయవచ్చు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినవారెవరో, వారు కార్యకలాపాలు నడిపే తీరు ఏంటో కనిపెట్టవచ్చు. పకడ్బందీగా సాక్ష్యాధారాల నివేదన, వ్యక్తుల గుర్తింపు, డిజిటల్ పాలనా నిర్వహణకు బ్లాక్ చెయిన్ అమోఘ సాధనం. మన పోలీసు, భద్రతా వ్యవస్థలకు ఎంతో ప్రయోజనకరం. డిజిటల్ వేలిముద్రలను బ్లాక్ చెయిన్‌లో భద్రపరచవచ్చు. బాడీ కెమేరాల ద్వారా సేకరించిన ఆడియో, వీడియో సమాచారాన్నీ నిక్షిప్తం చేయవచ్చు. సీసీటీవీ దృశ్యశ్రవణ సమాచారాన్నీ పొందుపరచవచ్చు. ఈ డేటాలో ఎవరూ జోక్యం చేసుకోలేరు కాబట్టి కోర్టులకు పకడ్బందీ సాక్ష్యాధారాలుగా సమర్పించవచ్చు. నేరగాళ్ల ముఖచిత్రాలు, నేర చరిత్రను, ఫోరెన్సిక్ నివేదికలనూ బ్లాక్ చెయిన్‌లో డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేయవచ్చు. ఈ సమాచారాన్ని తారుమారు చేయడం ఎవరికీ సాధ్యంకాదు.

### సైబర్ దాడుల నుంచి రక్షణకు...

బ్లాక్ చెయిన్ వల్ల కేసుల దర్యాప్తు, విచారణ వేగవంతమవుతుంది. పోలీసులు, నిఘా యంత్రాంగం, న్యాయవ్యవస్థ, అంతర్జాతీయ నేర నిరోధక సంస్థల మధ్య బ్లాక్ చెయిన్ చక్కని సమన్వయం ఏర్పరుస్తుంది. మన భద్రతా సంస్థల మధ్య కీలక, రహస్య సమాచారాన్ని మూడో కంటికి తెలియకుండా బ్లాక్ చెయిన్ ద్వారా పంపిణీ చేయవచ్చు. సైబర్ దాడులు, సైబర్ చౌర్యం నుంచి డేటాను కాపాడుకోవచ్చు. ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలను ఎదుర్కొనేందుకు సైతం ఈ సాంకేతికత ఉపకరిస్తుంది. బ్లాక్ చెయిన్ టెక్నాలజీలో ఆరితేరిన అమెరికా, ఇజ్రాయెల్, ఎస్తోనియా వంటి దేశాల నుంచి భారతీయ భద్రతా సంస్థలు నేర్చుకోవాల్సింది ఎంతైనా ఉంది. అయితే, ఇందులో కొన్ని సాంకేతిక లొసుగులూ లేకపోలేదు. ఈ సాంకేతికతపై ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో అదుపు ఉండదు. అందులోని సమాచారం సీమాంతర, గుప్త స్వభావం కలిగి ఉంటుంది. ఇలాంటి లక్షణాలే బ్లాక్ చెయిన్ సాంకేతికతను పోలీసు, భద్రత, న్యాయ వ్యవస్థలు నూటికి నూరు శాతం చేపట్టేందుకు అడ్డుపడుతున్నాయి.

మౌలిక వసతులు కరవు

భారత్‌లో బ్లాక్ చెయిన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో చేపట్టడానికి అవసరమైన మౌలిక వసతులు ఏర్పడలేదు. కేంద్ర, రాష్ట్రాల సిబ్బందికి అవసరమైన శిక్షణ కూడా లేదు. ఒకరి అధికారాల్లో మరొకరు జోక్యం చేసుకోరాదనే నిబంధన ఎటూ ఉంది. అంతర్జాతీయ స్థాయిలో కేంద్రీకృత నియంత్రణ సంస్థ కూడా లేకపోవడంతో ఒక దేశంలో జరిగిన నేరంపై దర్యాప్తు చేసేందుకు ఇతర దేశాలు- ఎంతమేర ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించవచ్చునేది సందేహమే. ఇది సమస్యాత్మకంగా మారవచ్చు. క్రిమినల్ కేసుల్లో ఒక దేశం మరొక దేశ అధికార పరిధిని అతిక్రమించకూడదు కదా! అలాగే వ్యక్తిగత సమాచార గోప్యతకు అత్యధిక దేశాలు చట్టాలు చేశాయన్న సంగతి మరవద్దు. నేరగాళ్లు బోగస్ పేర్లు, చిరునామాలను ఉపయోగించడం వల్ల వారి సమాచారం ఎంతవరకు విశ్వసనీయమనే ప్రశ్న ఎటూ ఉంది. ముఖ్యంగా క్రిప్టో కరెన్సీల విషయంలో ఈ ప్రశ్న చాలా కీలకం. నేరగాళ్లు అక్రమ ధనాన్ని దేశాల సరిహద్దులు దాటించడానికి బ్లాక్ చెయిన్ సాంకేతికతను ఉపయోగిస్తారు. వేర్వేరు దేశాల నుంచి కార్యకలాపాలు సాగించే ఈ అంతర్జాతీయ ముఠాలను గుర్తించడం సులభమేమీ కాదు. బ్లాక్ చెయిన్ నెట్‌వర్కులు స్వతంత్రంగా పనిచేసే కంప్యూటర్ యంత్రాంగాల నిర్వహణలో ఉంటాయి. వాటిపై ఏ ఒక్క దేశానికీ చట్టపరమైన అదుపు ఉండకపోవచ్చు. అవసరమైనప్పుడు ఈ కంప్యూటర్ల నుంచి మనకు కావాల్సిన సమాచారం పొందడం తేలిక కాకపోవచ్చు. మనదేశంలో 2000 సంవత్సరంనాటి సమాచార సాంకేతిక చట్టంతోపాటు రిజర్వు బ్యాంకు నిబంధనలూ బ్లాక్ చెయిన్ కార్యకలాపాలను నియంత్రిస్తాయి. వ్యక్తిగత సమాచారాన్ని కాపాడటానికి దాన్ని ఏయే సందర్భాల్లో చెరిపేయాలో, సరిదిద్దాలో 2023నాటి డిజిటల్ వ్యక్తిగత సమాచార గోప్యతా రక్షణ చట్టం నిర్దేశిస్తోంది. భారతీయ కోర్టులు ఎలక్ట్రానిక్ కాంట్రాక్టుల చెల్లుబాటును ఆమోదిస్తున్నా, బ్లాక్ చెయిన్ స్మార్ట్ కాంట్రాక్టులకు చట్టపరమైన ప్రాతిపదిక మాత్రం ఇంకా ఏర్పడాల్సి ఉంది. దీనికి సంబంధించి ఇతర దేశాలు రూపొందించిన చట్టాలను భారత్ పరిశీలించాలి. అలాగే బ్లాక్ చెయిన్ సాంకేతికతను పౌరులపై నిఘాకు ఉపయోగించకూడదు. పౌర హక్కులకు భంగం కలగకుండా జాగ్రత్తపడాలి. నైతికపరమైన సందిగ్ధతకు తావివ్వకూడదు.

# వాణిజ్య ఒప్పందాల్లో దూకుడు!



ప్రపంచంలోకెల్లా నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన ఇండియా- రానున్న రెండేళ్లలో మరో మెట్టు ఎగబాకాలని ఉవ్విళ్లూరుతోంది. 2047 నాటికి 'అభివృద్ధి చెందిన దేశం'గా నిలవాలని కాంక్షిస్తోంది. ఇందుకోసం దేశీయంగా జీఎస్టీ 2.0 సంస్కరణలు తీసుకొచ్చిన కేంద్రం వివిధ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) కుదుర్చుకోవడంలో దూకుడు ప్రదర్శిస్తోంది. వస్తుసేవల వాణిజ్యంలో సుంకాలు, సుంకాలేతర అడ్డంకులను పూర్తిగా తొలగించుకునేందుకు, గణనీయంగా తగ్గించుకునేందుకు రెండు, అంతకన్నా ఎక్కువ దేశాలు తమ మధ్య ఎఫ్‌టీఏలను కుదుర్చుకుంటుంటాయి. పెట్టుబడుల పరిరక్షణ, మేధోసంపత్తి హక్కులు, వివాద పరిష్కార మార్గాల వంటి అంశాలు ఇందులో మిళితమై ఉంటాయి. ఎఫ్‌టీఏలు- ఎగుమతులు, దిగుమతుల భారాన్ని తగ్గిస్తాయి. అంతర్జాతీయ విపణుల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తాయి. తక్కువ టారిఫ్‌లకే ముడిపదార్థాలు పొందడంలో ఉపకరిస్తాయి. వీటివల్ల వ్యాపారులు లబ్ధి పొందుతారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 350కి పైగా ఎఫ్‌టీఏలు అమల్లో ఉన్నాయి. ఈ ఒప్పందాలు సుంకాల పరంగానే కాకుండా వ్యూహాత్మకంగానూ లాభదాయకమే. విదేశీ పెట్టుబడులు పెరగడానికి, ఉద్యోగ కల్పన మెరుగవ్వడానికి ఇవి ఉపయోగపడతాయి. అంతర్జాతీయ విపణుల్లో ఒడుదొడుకులను తట్టుకొని నిలబడటానికి దోహద పడతాయి. అందుకే- కొన్నేళ్లుగా ఎఫ్‌టీఏలపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. జపాన్, దక్షిణ కొరియా, బ్రిటన్ తదితర దేశాలతోపాటు ఆసియాన్ వంటి సంఘాలతోనూ మన దేశానికి ఎఫ్‌టీఏలు కుదిరాయి. ఒమన్‌తో గతవారమే ఒప్పందం ముడిపడింది. న్యూజిలాండ్‌తో కూడా తాజాగా ఎఫ్‌టీఏ ఖరారైంది.

దేశీయ పరిశ్రమలకు లబ్ధి

భారత ఆర్థిక వ్యూహానికి ఎఫ్‌టీఏలు మూల స్తంభాల్లాంటివి. అంతర్జాతీయ సరఫరా గొలుసుల్లో మన దేశం లోతుగా సమ్మిళితమవడానికి ఇవి దోహదపడతాయి. ఎగుమతుల శక్తిని, ఎగుమతి విపణుల సంఖ్యను పెంచుకోవడానికి ఉపకరిస్తాయి. ఇప్పటికే కుదిరిన ఎఫ్‌టీఏలతో- కొన్ని విదేశీ విపణుల్లో భారతీయ ఉత్పత్తులు, సేవలకు సుంకాలరహితంగా, కొన్నిసార్లు తక్కువ సుంకంతో ప్రవేశం దక్కుతోంది. దీనివల్ల దేశీయంగా కార్మిక శక్తి ఎక్కువగా అవసరముండే జౌళి, వ్యవసాయం, తోలు, ఇంజినీరింగ్ ఉత్పత్తుల వంటి పరిశ్రమలు లబ్ధి పొందుతున్నాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల ఆయా దేశాలతో ద్వైపాక్షిక వాణిజ్యం గణనీయంగా పెరుగుతుంది. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 కల్లా రెట్టింపు చేసుకోవాలని బ్రిటన్, ఇండియా తలపోశాయి. ఇందుకోసం 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం(సెటా)' పేరుతో ఎఫ్‌టీఏ కుదుర్చుకున్నాయి. సెటాతో 99శాతం భారతీయ ఉత్పత్తులకు బ్రిటన్‌లో సుంకాలరహిత ప్రవేశం లభిస్తుంది. దీనివల్ల చైనా, వియత్నాం వంటి మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌లతో భారతీయ ఉత్పత్తులు పోటీ పడగలుగుతున్నాయి. ఐరోపా స్వేచ్ఛా వాణిజ్య సంఘం(ఈఎఫ్‌టీఏ)తో ఇండియా కుదుర్చుకున్న 'వాణిజ్యం, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం(టెపా)' ఈ ఏడాది అక్టోబరు నుంచి అమల్లోకి వచ్చింది. స్విట్జర్లాండ్, నార్వే, లీచ్‌టెన్‌స్టీన్, ఐస్‌లాండ్‌ల్లో 99.6శాతం భారతీయ ఉత్పత్తులపై సుంకాలను పూర్తిగా తొలగించేందుకు అది దోహదపడుతోంది. రానున్న పదిహేనేళ్లలో ఇండియాలో పది లక్షల ప్రత్యక్ష ఉద్యోగాల సృష్టికి ఈ ఒప్పందం సహాయపడనుంది.

### ఒడుదొడుకులను తట్టుకునేలా...

ఇండియా ఎగుమతులు గత నెలలో 15.52శాతం పెరిగి (ఏడాది కిందటితో పోలిస్తే) 73.99 బిలియన్ డాలర్లకుచేరాయి. దిగుమతులు 80.63 బిలియన్ డాలర్ల వద్ద దాదాపు స్థిరంగా ఉన్నాయి. దీంతో- వాణిజ్యలోటు 61శాతం తగ్గి, 6.64 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అమెరికా సుంకాలు పలు దేశాలను కలవరపెడుతున్నాయి. సరఫరా గొలుసుల స్థిరత్వాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయి. రష్యా నుంచి ముడిచమురు భారీగా కొనుగోలు చేస్తున్నందుకు దిల్లీపైనా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సుంకాల కొరడా ఝళిపించారు. అయినప్పటికీ మన ఆర్థిక వ్యవస్థ మంచి పనితీరునే కనబరిచింది. అంతర్జాతీయంగా తలెత్తే అనిశ్చిత పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవడానికి ఎఫ్‌టీఏలు దోహదపడతాయి. ఈయూతోపాటు అమెరికా, చిలీ, పెరూ, ఇజ్రాయెల్ వంటి దేశాలతో ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు ఇండియా గట్టిగా ప్రయత్నిస్తోంది. అంతర్జాతీయ విపణిలో పోటీ కారణంగా పాడి, నూనె, విత్తనాల వంటి రంగాల్లో దేశీయ వ్యాపారులు ఒత్తిడికి లోనయ్యే ముప్పుంది. కాబట్టి, వారికి భరోసా కల్పిస్తూనే ఎఫ్‌టీఏలను పట్టాలెక్కించే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. పలు దేశాలతో చర్చలు తుదిదశకు చేరుకున్నాయి. అవి ఫలిస్తే- అంతర్జాతీయ ఆర్థిక రంగంలో ఒడుదొడుకులను ఇండియా మరింత సమర్థంగా తట్టుకోగలుగుతుంది. ఎఫ్‌టీఏ ఫలాలను పొందేందుకు దేశంలో తయారీ యూనిట్లను నెలకొల్పేందుకు విదేశీ కంపెనీలు ముందుకొస్తాయి. భారతీయులకు తక్కువ ధరలకే ఎక్కువ రకాల, మేలిమి ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయి. స్వదేశీ ఉత్పత్తుల నాణ్యత కూడా మెరుగవుతుంది. 'వికసిత్ భారత్' సాకారం సులువవుతుంది. ఎలాగైనా పతకాలు గెలిచి తీరాలన్న దురాశతో పలువురు క్రీడాకారులు నిషేధిత ఉత్ప్రేరకాలు తీసుకుంటున్నారు. కొందరేమో చికిత్సలకు వాడుతున్న మందుల మూలంగా డోపింగ్ మకిలి అంటించు కుంటున్నారు. 2021-24 మధ్యకాలంలో ఇండియాలో 640 మంది ఆటగాళ్లు డోపింగ్ టెస్టుల్లో విఫలమయ్యారు. 2021లో డోపీలు 42 మంది ఉంటే, 2024 నాటికి వారి సంఖ్య 260కి పెరిగింది. నాలుగేళ్లలో డోపింగ్ పరీక్షల్లో దొరికిపోయిన క్రీడాకారుల్లో ఆయా విభాగాల వారు..

# పాలమూరు ఎంతకాలం బలి కావాలి?

పాలక రాజకీయ క్రీడలకు పాలమూరు ఎంత కాలం బలి కావాలి? మాజీ, ప్రస్తుత ముఖ్యమంత్రులకు పాలమూరు అధ్యయన వేదిక వేస్తున్న సూటి ప్రశ్న ఇది. చాలా కాలం తరువాత బీఆర్ఎస్ అధ్యక్షుడు తమ పార్టీ ఆఫీసుకు వస్తే తెలంగాణకు అది ప్రముఖ వార్త అయిపోయింది. ఆయన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. ఆయన డిసెంబర్ 21న తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీటింగ్ జరిపారు. నిన్ననే కేసీఆర్ ప్రెస్ మీటింగ్‌కి ప్రతి స్పందనగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ప్రతినిధులతో ముచ్చట జరిపారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో ఏమి పనులు చేయవలసి ఉండినదో, ప్రజలు ఎందుకు తెలంగాణ రాష్ట్రం సాదించుకున్నారో పట్టకుండా మాజీ ముఖ్యమంత్రి అనేక ప్రశ్నలు అడిగారు. అలాగే ఈ రెండేళ్లుగా పాలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ తప్పులను ప్రశ్నించారు. ఇద్దరి మీడియా సంభాషణలను అలా ఉంచి చూస్తే దీని వల్ల మహబూబ్‌నగర్ జిల్లా తీవ్రంగా నష్టపోయింది. జిల్లాకు గత ఏడు దశాబ్దాలుగా జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం అత్యవసరంగా గుర్తించి చర్యలు తీసుకోవాలి.

### ఎనిమిదేండ్లు గడిచినా ప్రాజెక్టు పెండింగే...

2014 జూన్‌లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తరువాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ పథకం లక్ష్యాలను దారి మళ్లించి దిగువన శ్రీశైలం ప్రాజెక్టు లోకి మార్చి 2015 జూన్ 11న శంకుస్థాపన చేశారు. మూడేళ్ల కాలంలో పూర్తి చేయడానికి అవకాశం ఉన్న ప్రాజెక్టును ఎనిమిది ఏండ్లు గడిచినా పూర్తి చేయలేదు. ఇంతే కాక 2015 జూన్ 12న నల్లగొండ జిల్లాలో దిండి లిఫ్ట్ పనులకు శంకుస్థాపన చేశారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ పథకం లాంటి ఒక ప్రతిపాదన లేకుండా, దానిపై ఒక చర్చ లేకుండా కేసీఆర్ ఎందుకు శంకుస్థాపన చేశారో ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలి. ఈ తప్పుడు పథకాన్ని తీసుకొచ్చి పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ పథకానికి జోడించి తీరని నష్టం చేశాడు. దిండి లిఫ్ట్‌లో రిజర్వాయర్‌లు, కాలువల పనులను వేగవంతం చేశారు. ఎందుకు పాలమూరు లిఫ్ట్‌కు అన్యాయం చేశారో ఒక్కసారి కూడా నిజం చెప్పలేదు.

పాలమూరుపై విచారణ ఏది?



ఇక ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ పథకాన్ని సీరియస్‌గా పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం లిఫ్ట్ పనులతోపాటు పాలమూరు పనుల మీద ఎందుకు విచారణ జరపలేదు? మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం చేసే విధంగా ఆవే పనులు ఎందుకు కొనసాగిస్తున్నారు. లక్ష్మీదేవిపల్లి పనులు వదిలేసి దిండి లిఫ్ట్ పనులు ఎందుకు చేస్తున్నారో ప్రజలకు చెప్పాలి కదా. దిండి లిఫ్ట్ పనులు చేస్తుంటే గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు చేస్తున్నారు. దిండి లిఫ్ట్‌ను నాగార్జున సాగర్ నుంచి నీటిని తీసుకునే విధంగా చేపట్టి ఉంటే ఇప్పుడు దిండి లిఫ్ట్ పేరుతో వేలాది ఎకరాల పేద రైతుల భూములు, గ్రామాలను ముంపు బారి నుండి కాపాడేందుకు అవకాశం ఉండేది.

### దిండి లింఫ్ట్ నిజాలు బయటపెట్టరేం?

ఒకరిని ఒకరు ముఖ్య మంత్రులు తిట్టిపోసుకుంటున్నారు కానీ దిండి లిఫ్ట్ కు సంబంధించి ఎవరూ నిజాలు బయటకు చెప్పడం లేదు. నీటి పారుదల శాఖా మంత్రి కూడా పాలమూరు, దిండిలిఫ్ట్‌కు సంబంధించి నిజాలు చెప్పడం లేదు. ఇపుడు నీటి పారుదల శాఖా మంత్రి చెబుతున్న దిండి లిఫ్ట్‌కు, ప్రస్తుతం ఉన్న దిండి ప్రాజెక్టుకు సంబంధం లేదు. వీళ్లు చెబుతున్న దిండి లిఫ్ట్ నీరు రిజర్వాయర్ నుంచి లేదా రిజర్వాయర్ నుంచి, లేదా ఈ దారిలో కాలువ ద్వారా దగ్గర దుందుభి నదిలోకి చేరి రిజర్వాయర్ నుండి ఎడమ కాలువ ద్వారా అంటే దుందుభి నదికి సమాంతరంగా మరో దుందుభి నది లాగా సింగ రాజ పల్లి రిజర్వాయర్‌కి చేరి అటు తర్వాత గోకారం రిజర్వాయర్ నుంచి ఇర్విన్ రిజర్వాయర్‌కి చేరి గొట్టు ముక్క రిజర్వాయర్‌కు పోతాయి. ఈ మొత్తంలో దిండికి, ఆ నీటికి సంబంధం లేదు. ఇవి పూర్తిగా మహబూబ్ నగర్ ప్రజలు తమ హక్కుగా రెండు దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న కృష్ణ నీరు. ఈ పదకొండు సంవత్సరాల కాలంలో ఒక్క నీటి పారుదల పథకం కూడా పూర్తి చేయలేక పోయారు. ఉన్న కాలువల నీరు కూడా సాగర్ కాలువల ద్వారా విడుదల చేసే అవకాశాలు లేవు. ఇది కేసీఆర్‌కు, రేవంత్‌కు బాగా తెలుసు.

### సమగ్ర జలవిధానం ఆవశ్యం

కృష్ణా నది జలాల పంపిణీలో న్యాయం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీలు గట్టిగా పోరాటం చేయాలి. బ్రిజేష్ ట్రిబ్యునల్‌లో న్యాయం కోసం సమర్థవంతంగా వాదనలు వినిపించాలి. పరస్పరం విమర్శలు కాక సహకారం ఇచ్చుకోవాలి. రాష్ట్రంలో జిల్లాల మధ్య వైరుధ్యం తలఎత్తకుండా, భూముల ముంపు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రం కోసం ఒక సమగ్ర జల విధానం రూపొందించాలి. దీనిలో ప్రజలను, ఇంజనీర్లను భాగం చేయాలి. తెలంగాణ సాగునీటి మంత్రి నల్లగొండ మంత్రిగా కాకుండా రాష్ట్ర మంత్రిగా ఆలోచించాలి. బాధ్యతగా పని చేయాలి. మహబూబ్ నగర్ జిల్లా భూములు ముంచే దిండి లిఫ్ట్ పథకాన్ని రద్దు చేయాలి. మహబూబ్ నగర్ ప్రజలను బజారు పాలు చేయడం తగదు.

## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జిహాదీల దిష్టి బొమ్మ దగ్ధం...



మంథనిరూరల్,(ఆకాంక్ష) డిసెంబర్ 24 బంగ్లాదేశ్‌లో జిహాదీల మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ దేశవ్యాప్త నిరసనల పిలుపు మేరకు బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి జిహాదీల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మంథని ప్రధాన వీధుల్లో బజరంగ్ దళ్ కార్యకర్తలు నినాదాలతో ర్యాలీగా కదిలి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హత్యాకాండను ప్రతి హిందువు తీవ్రంగా ఖండించాలన్నారు. ఇటీవల దీపు చంద్రపై జరిగిన కిరాతక హత్య మానవత్వానికే మచ్చ తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులపై జరుగుతున్న దాడులు, మతోన్మాద చర్యలను సహించేది లేదని, ఇటువంటి మూఢ మతోన్మాదాన్ని ఎదుర్కొని తిప్పికొడతామని హెచ్చరించారు. బజరంగ్ దళ్ హిందువుల రక్షణ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా వెనుకాడదని స్పష్టం చేశారు. మతోన్మాద జిహాదీ చర్యలకు తగిన గుణపాఠం చెప్పక తప్పదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులపై జరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మంథని ప్రకండ ఉపాధ్యక్షులు రావుల సతీష్, బజరంగ్ దళ్ ప్రముఖులు రాజేష్, ధర్మజాగరణ ప్రతినిధి కనుకుంట్ల స్వామి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, కెక్కెర్ల అనిల్, కొమురవెల్లి హరీశ్, మెడగొని రాజమౌళి గౌడ్, తూర్పటి రాము, వడ్లకొండ శ్రావణ్, నరేందర్ రెడ్డి, ఎల్లంకి హరీష్, శేఖర్, అజయ్, చరణ్, సాయికృష?, నాగేష్ తదితరులు పాల్గొన్నారు. బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.

### వినియోగదారుడు కొనుగోలు చేసిన

## ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలి...

వస్తువుల కొనుగోలు సమయంలో వస్తువు ధర, నాణ్యతను పరిశీలించాలి...

జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్...

పెద్దపల్లి, (ఆకాంక్ష) డిసెంబర్ 24 వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ..వినియోగ దారులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పకుండా రసీదు తీసుకోవాలని సూచించారు. మార్కెట్లో ఎటువంటి వస్తువు కొన్న అప్రమత్తంగా ఉండాలని, తమకు ఎదురైన సమస్యలను కన్స్యూమర్ ఫోరం దృష్టికి తీసుకువెళ్లాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మనం చెల్లించిన మొత్తానికి నాణ్యమైన వస్తువులను పొందడం వినియోగదారుల హక్కు అని, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్ట పోకుండా ముందు జాగ్రత్త పడవచ్చునని తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు యొక్క నాణ్యతను పరిశీలించాలని, ప్రకటనలకు ఆకర్షితులై మోసపోకూడదని, తప్పనిసరిగా సరి అయిన బిల్లు తీసుకోవాలని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.మనం జాగ్రత్తగా లేకుంటేనే అవతలి వ్యక్తి మోసం చేయడానికి ఎక్కువగా అవకాశం ఉన్నదని, కొంటున్న ప్రతి వస్తువుపై ముందుగానే అవగాహన కలిగి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న వాటిని ఎంపిక చేసుకోవాలని, జాగ్రత్తలు పాటించి మోసపోయిన సందర్భంలో అట్టి వస్తువు, సేవలపై వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం పరిష్కారం పొందవచ్చని సూచించారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు నాణ్యత లేదనో, ధర ఎక్కువగా తీసుకున్నారనో, ముగింపు తేదీ గడిచిందనో, తూకంలో తేడా ఉందని నిర్ధారణకు వచ్చినప్పుడు జిల్లా కేంద్రంలో ఉండే వినియోగదారుల ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సంవత్సరం ఏర్పాటుచేసిన డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని,వినియోగ దారుల న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జాతీయ వినియోగదారుల ఫోరం అధ్యక్షులు కె ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతన సోనీ, పౌర సరఫరాల శాఖ అధికారి కే. శ్రీనాథ్ , స్టేట్ లీగల్ సెల్ అధ్యక్షులు వరలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 30న జాబ్ మేళా నిర్వహణ...

జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్....

పెద్దపల్లి ,డిసెంబర్ 24(ఆకాంక్ష) : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు డిసెంబర్ 30న మంగళవారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ , రిటైల్ ట్రైన్ మొత్తం 100 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ ,ఎం ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ అసోసియేట్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర?త సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు.ఆసక్తి ఉన్నవారు డిసెంబర్ 30న ఉదయం 11 గంటల సర్టిఫికెట్స్ జిరాక్స్ లతో %=శీశీఎ చీశీ%. 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధికల్పనాధికారి ఎం.రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అందరి భాగస్వామ్యంతోనే క్షయ నిర్మూలన సాధ్యం....



నాగర్ కర్నూల్, (ఆకాంక్ష) డిసెంబర్ 24 ప్రజలందరి సహకారం, సమిష్టి భాగస్వామ్యం ఉంటేనే క్షయ (టిబి) వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ అన్నారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ పట్టణంలో ఈదమ్మ గుడి, రామాలయం పరిసరాల్లో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈదమ్మ గుడి వద్ద 112 మంది, రామాలయం వద్ద 82 మంది క్షయ వ్యాధి అనుమానితులకు ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించినట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ముందస్తుగా క్షయ సోకే అవకాశం ఉన్న మద్యం సేవించే వారు, ధూమపానం చేసేవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, వయోవృద్ధులు, ప్రస్తుతం క్షయ చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యుల జాబితాను సిద్ధం చేసి, శిబిరానికి ఒకరోజు ముందే సమాచారం అందించి వారిని తరలించినట్లు చెప్పారు. ఈ విధంగా విస్తృతంగా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం ద్వారా ప్రాథమిక దశలోనే వ్యాధిగ్రస్తులను గుర్తించి తక్షణమే చికిత్స అందించవచ్చని, తద్వారా క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టడం సాధ్యమవుతుందని డాక్టర్ రవికుమార్ స్పష్టం చేశారు. క్షయ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం క్షయ వ్యాధిగ్రస్తుల ఇళ్లకు వెళ్లి వారు తీసుకుంటున్న మందులను పరిశీలించి, ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్ వినియోగంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రఫిక్, వైద్యాధికారి డాక్టర్ వాణి, ఎంఎల్‌హెచ్‌పీలు కీర్తన, సాయి శ్రీ, సిహెచ్ఓ మినహాజ్, ఎస్‌టీఎస్ శ్రీను, ఆరిఫ్, ఏఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ చట్టంపై ప్రవేశ

## పెట్టిన బిల్లును రద్దు చేయాలి...



బిజినేపల్లి(ఆకాంక్ష) డిసెంబర్ 24 పార్లమెంటులో ప్రవేశపెట్టిన వి బి జీ రామ్ జీ బిల్లును వెంటనే రద్దు చేసి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం%--%2005ను యథాతథంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నాగర్‌కర్నూలు జిల్లా కార్యదర్శి కే. తిరుపతయ్య డిమాండ్ చేశారు. బుధవారం బిజినేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కరువు పనుల కోసం ప్రభుత్వం వద్ద అడుక్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసి, కేవలం పథకంగా కొత్త చట్టం పేరుతో "వికసిత్ భారత్ %--% గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్"ను తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంపై పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును తక్షణమే ఉపసంహరించు కోవాలని నేషనల్ అగ్రికల్చర్ అలైడ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నిరసనల్లో భాగంగా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం బిజినేపల్లి మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు, మహిళా సంఘాల ప్రతినిధులు, బహుజన నాయకులు, సామాజికవేత్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు ప్రసంగించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ రవికుమార్‌కు అందజేశారు. గ్రామీణ పేదల పట్ల ప్రభుత్వాలకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే కొత్త చట్టాన్ని వెంటనే నిలిపివేసి, "గ్రామీణ ఉపాధి హామీ చట్టం"ను యథాతథంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన పని హక్కును కొనసాగించాలని కోరారు. కుటుంబానికి ఒక జాబ్‌కార్డు కాకుండా ప్రతి కార్మికునికి ఒక జాబ్‌కార్డు ఇవ్వాలని, ఒక్కొక్కరికి 200 పని దినాలు ఉపాధి కల్పించాలని స్పష్టం చేశారు.అలాగే 8వ వేతన సంఘం సిఫార్సుల మేరకు రోజువారీ వేతనాన్ని కనీసం రూ.920గా నిర?యించి, పని చేసిన వారం లేదా 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలోని అన్ని హక్కులు కూలీలకు అందాలని, పని కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి చెల్లించాలని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి ఐదు ఎకరాల వ్యవసాయయోగ్యమైన భూమి పంచి, నీటి వసతులు కల్పించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంపై పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును ఉపసంహరించుకోవాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం%--%2025ను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జే. ఈశ్వరమ్మ, జిల్లా మహిళా కార్యదర్శి ఎం. శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి, రాష్ట్ర మహిళా కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టగళ్ళ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### నట్టల నివారణతోనే పశువుల

## ఆరోగ్యం కలెక్టర్ బడావత్ సంతోష్



బిజినేపల్లి, (ఆకాంక్ష) డిసెంబర్ 24నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా సామూహిక నట్టల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 11 లక్షల 25 వేల గొర్రెలు, మేకలకు కడుపులోని నులిపురుగుల నిర్మూలనతో పాటు వాటి ఎదుగుదలకు దోహదం చేసే నట్టల మందుల పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.బుధవారం తెలకపల్లి మండల పరిధిలోని చిన్న ముద్దునూర్ గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక నట్టల నివారణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులు, పశుపోషకులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచితంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పశువులు ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నట్టల వల్ల పశువుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, రక్తహీనత, బరువు తగ్గడం, నిరసించడం, పాల ఉత్పత్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయని కలెక్టర్ వివరించారు. రైతు ఆర్థికాభివృద్ధిలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తుందని, పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. కుటుంబ స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా సమగ్ర అభివృద్ధికి పశువుల ఆరోగ్యం మూలాధారమని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి మండలాల వారీగా 50 బృందాలుగా పశువైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ బృందాలు అన్ని గ్రామాల్లో పర్యటించి గొర్రెలు, మేకలు సహా పశువులకు నట్టల మందులను త్రాగిస్తాయని చెప్పారు. ముఖ్యంగా గొర్రెలు మేకల పెంపకందారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తప్పనిసరిగా నట్టల మందులు త్రాగించాలని సూచించారు.నట్టల నివారణ మందులు త్రాగించడం వల్ల పశువుల శరీరంలోని అంతర్ పరాన్నజీవులు పూర్తిగా నశించి పశువులు ఆరోగ్యంగా మారతాయని బరువు పెరగడం, పునరుత్పత్తి సామర్థ్యం మెరుగుపడటం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే వ్యాధి నిరోధక శక్తి పెరిగి అంటువ్యాధుల బారిన పడకుండా రక్షణ లభిస్తుందని తెలిపారు. పశువుల ఆరోగ్య సంరక్షణలో నట్టల నివారణ అత్యంత కీలకమని, నిరీ?త కాలాల్లో నిర్లక్ష్యం చేయకుండా మందులు త్రాగించడం ద్వారా పశుసంపదను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయం పశుసంవర్ధక రంగాలు పరస్పర ఆధారంగా అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞానశేఖర్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గొర్రెలు%--మేకల పెంపకందారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ కు ఘన సన్మానం...!



రామగిరి. (ఆకాంక్ష) డిసెంబర్ 24 పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, సుంకరి మహేష్, ఉప సర్పంచ్, బసినేని వినోద వార్డు సభ్యులు నీలం శ్రీనివాస్, గోసిక విజయ్, సుందిళ్ల శారద, దేగ సందీప్, గోశిక రాజనర్సు, సుందిల్ల కనకతార, గుమ్మడి మల్లయ్య,ను గౌడ సంఘం అధ్యక్షుడు గురుదేవుని శ్రీనివాస్ మరియు వారి సంగం సభ్యలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధియే నా దేయంగా పనిచేస్తానని అన్నారు. ఆయన చెప్పిన వాగ్దానాలన్నీ తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలి...

అఖిలపక్ష జే.ఎ.సి ఏర్పాటు...



గోదావరిఖని, (ఆకాంక్ష) డిసెంబర్ 24రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖనిలో అఖిలపక్ష జేఏసీని ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన మల్లేష్ దీక్ష శిబిరానికి అఖిలపక్ష జేఏసీ కమిటీ సభ్యులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ జేఏసీ సమావేశం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన స్థానిక అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ సమావేశంలో గోదావరిఖనిలో ఇటీవల జరుగుతున్న అక్రమ కూల్చివేతలు, ముఖ్యంగా చిరు వ్యాపారుల దుకాణాల కూల్చివేతలపై విస్తృతంగా చర్చించారు. కూల్చివేతల వల్ల ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులకు నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉచితంగా దుకాణాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల గోదావరిఖని పట్టణంలో దారి మైసమ్మ ఆలయాలను కూల్చివేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సిరిశెట్టి మల్లేష్ చేపట్టిన దీక్షకు మద్దతుగా జేఏసీ సభ్యులు పాల్గొని, పూర్తి కార్యచరణను దీక్ష శిబిరం వద్ద ప్రకటిస్తామని జేఏసీ కమిటీ నేతలు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలోని కార్మిక సంఘాలు, వ్యాపార సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలను అఖిలపక్ష జేఏసీలోకి ఆహ్వానిస్తున్నామని, ఈ పోరాటంలో అందరూ కలిసి రావాలని వారు కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పర్లపల్లి రవి నారాయణదాసు, మారుతి, హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు తోట వేణు, బీజేపీ నాయకులు మేరుగు హన్మంత్ గౌడ్, కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేష్, న్యూ ఇండియా పార్టీ నాయకులు జేవీ రాజు, వేముల అశోక్, ఐఎఫ్‌టీయూ నాయకుడు కృష?, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ మాస్ లైన్ నాయకుడు తోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వచర్ల కృష?, వేణి, గాదం విజయ, జనగామ కవిత, సరోజినీ, బుర్రి వెంకటేష్, రమ్య యాదవ్, ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామకృష?, చింటూ తదితరులు హాజరయ్యారు.

## చలికాలంలో "గుండెపోటు"కు కారణాలివే! – వైద్య నిపుణులు ఏం చెప్తున్నారంటే!

ఈ సీజన్?లో రోగనిరోధక శక్తి తక్కువ – ఎండకు తిరగడంతో పాటు ఏం చేయాలో తెలుసా?



వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గి, వెన్నులో వణుకు పుట్టించే చలితో పిల్లలు, వృద్ధులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. చిన్నారులకు ముక్కులో నుంచి రక్తం కారడం, చంటి పిల్లల్లో న్యుమోనియా, పెద్దల్లో ఆస్తమా పెరుగుతున్నాయి. గుండె సంబంధిత రుగ్మతలున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకూ పెరుగుతున్న చలి కారణంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! శీతాకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. శరీరానికి ఎండ సరిగ్గా తగలక విటమిన్ డి లోపం తలెత్తి, రోగనిరోధక శక్తి క్షీణించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా వివిధ రకాల అనారోగ్యాలు చుట్టుముడతాయని అంటున్నారు. మరి, ఈ సమస్యల్ని నివారించాలంటే ఈ కాలంలో లభించే కొన్ని ఆహారం, వ్యాయామాలతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. జర్నీ చేస్తే వాంతులు, తల తిరుగుతోందా? – ఈ టిప్స్?తో చెక్ పెట్టొచ్చంటున్న నిపుణులు ఈ జాగ్రత్తలు తప్పనిసరి : చలి తీవ్రత పెరగడంతో అనేక లక్షణాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, జ్వరంతో బాధపడే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ కాలంలో చిన్నారుల్లో తీవ్రమైన జ్వరాలు కనిపిస్తుంటాయని చెబుతున్నారు. ఊపిరితిత్తుల ఇన్?ఫెక్షన్లు ఎక్కువగా సోకుతుంటాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా న్యుమోనియా సోకకుండా జాగ్రత్తపడాలని తెలియజేస్తున్నారు. అలాగే, అనేక రకాల అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలూ పిల్లలపై దాడి చేస్తుంటాయని పేర్కొంటున్నారు. నెలలోపు వయసున్న పసిపిల్లల్లో 'హైపోథర్మియా' వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అంటే శరీర ఉష్ణోగ్రత తగ్గిపోయి వారి శరీరం చల్లబడుతుందని పేర్కొంటున్నారు. ఇది చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. కాబట్టి పసిపిల్లల్ని వెచ్చగా ఉంచాలని సూచిస్తున్నారు. అలాగే, పొడి వాతావరణం వల్ల ముక్కు ఎండిపోయి లోపల నుంచి రక్తస్రావం జరుగుతుందని పేర్కొంటున్నారు. జలుబు తీవ్రంగా ఉండడం వల్ల ఎక్కువసార్లు ముక్కు చీదినా, లోపల తరచూ వేలు పెట్టినా రక్తం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. శీతల వాతావరణం గుండె సమస్యలున్న వారికి ప్రమాదకరం. రక్తనాళాలు సంకోచించడం వల్ల హైబీపీకి దారితీస్తుంది. తద్వారా గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. చల్లని వాతావరణం వల్ల రక్తం చిక్కుబడి క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంది. శ్వాసకోశ సంబంధిత సమస్యల వల్ల గుండెకు సరఫరా అయ్యే ప్రాణవాయువు శాతం తగ్గడంతో దాని పనితనం దెబ్బతింటుంది. చలిగా ఉందని చాలా మంది శారీరక శ్రమ లేదా వ్యాయామం తగ్గిస్తారు. దీనివల్ల గుండె సమస్యలు అధికమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలున్న వారు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలి. ఉదయం కాస్త ఎండ వచ్చాక వ్యాయామం కొనసాగించాలి. జన సమూహంలోకి వెళ్లినపుడు మాస్కులు ధరించాలి. కొవ్వు పదార్థాలను తినకూడదు. చక్కెర ఎక్కువ కలిగిన ఆహారాన్ని నిషేధించాలి. ఏదైనా ఇబ్బంది కలిగితే వైద్యులను వెంటనే సంప్రదించాలి. – డాక్టర్ అజయ్, గుండె వైద్యుడు, కిమ్స్ ఆసుపత్రి, హైదరాబాద్ ఆహారం, వ్యాయామం : ఈ సీజన్?లో వ్యాధుల బారిన పడకుండా నిపుణుల సూచనలు అనారోగ్యకరమైన చిరుతిళ్లు జోలికి వెళ్లకుండా వేడి ఆహారాన్ని, ముఖ్యంగా ఆకుకూరలను భోజనంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. నూనెలు ఎక్కువగా ఉండే వేపుళ్లు, పిండి వంటలను కట్టిడి చేయాలని పేర్కొంటున్నారు. వేడివేడి సూప్?లను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కాలంలో దాహం లేదని పిల్లలు మంచి నీళ్లు ఎక్కువగా తాగరు. దీనివల్ల చర్మం, పెదవులు పొడిబారి రక్తస్రావం జరుగుతుందని తెలియజేస్తున్నారు. కాబట్టి దాహంగా అనిపించకున్నా నీళ్లు తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు. రోజుకు కనీసం రెండు, మూడు సార్లు చర్మానికిమాయిశ్చరైజర్లురాసి పొడిబారకుండాచూసుకోవాలంటున్నారు. చలి ఎక్కువగా ఉంటే వ్యాయామం ఇంటి లోపల చేయొచ్చని చెబుతున్నారు. కాస్త ఎండ వచ్చాక నడక, ఇతర శారీరక శ్రమ కలిగించే ఎక్సర్?సైజ్?లు తప్పనిసరంటున్నారు. ఉన్ని దుస్తులతో చలి తగలకుండా వెచ్చగా ఉండడం అందరికీ మేలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## చల్లని వేళ నోరూరించే "మిరియాల రసం" – ఘాటుగా

గొంతులోకి దిగుతుంటే ఈ కిక్కే వేరబ్బా!





ఉడుపి స్టైల్?లో టేస్టీ అండ్ స్పైసీ 'మిరియాల చారు' – వేడి వేడి అన్నంలోకి అద్దిరిపోతుంది! చల్లని క్లైమేట్?లో వేడి వేడి అన్నంలోకి రసం, చారు, సాంబార్ వంటివి తినడానికి ఎక్కువ మంది ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. అలాగే, ఈ వింటర్ సీజన్?లో చాలా మందిని జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి సమస్యలు ఇబ్బందిపెడుతుంటాయి. దాంతో నోటికి ఏమి తిన్నా అంత రుచికరంగా అనిపించవు. దీంతో ఏదో ఒక రసం చేసుకోవాలని అనుకుంటారు. అయితే అలాంటి వారందరి కోసం ఒక అద్దిరిపోయే రెసిపీ వెయిట్ చేస్తోంది. అదే, ఘాటు ఘాటుగా ఘుమాయించే ఉడుపి స్టైల్ "మిరియాల రసం". ఇది చాలా రుచికరంగా ఉండి తిన్నాకొద్దీ తినాలనిపిస్తుంది. అలాగే, దీని తయారీకి టమాటాలు, ఉల్లి, వెల్లుల్లి, పచ్చిమిర్చి వంటివి కూడా అవసరం లేదు. చాలా తక్కువ పదార్థాలతో అప్పటికప్పుడు ?ఈజీగా రెడీ చేసుకోవచ్చు. మరి, ఈ టేస్టీ అండ్ హెల్దీ రసం రెసిపీని ఎలా చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

### కావాల్సిన పదార్థాలు :

మిరియాలు – ఒక టేబుల్?స్పూన్ నెయ్యి – అర టేబుల్?స్పూన్ ధనియాలు – ఒక టేబుల్?స్పూన్ ఎండుకొబ్బరి ముక్కలు/తురుము – రెండు టేబుల్?స్పూన్లు పొట్టు మినపప్పు – ఒకటిన్నర టేబుల్?స్పూన్లు జీలకర్ర – అర టీస్పూన్ చింతపండు – ఉసిరికాయంత బెల్లం తురుము – ఒక టేబుల్?స్పూన్లు

పసుపు – అర టీస్పూన్ రాళ్ల ఉప్పు – రుచికి తగినంత తాలింపు కోసం : నెయ్యి – అర టేబుల్?స్పూన్ ఆవాలు – అర టీస్పూన్ కరివేపాకు – కొద్దిగా ఇంగువ – చిటికెడు రాజస్థానీ స్టైల్?లో కరకరలాడే "మిర్చీ బజ్జీలు" – ఆలూ స్టఫింగ్?తో అదుర్స్ అనిపిస్తాయి! ఈ స్పైసీ అండ్ టేస్టీ రసం రెసిపీ కోసం ముందుగా ఒక గిన్నె?లో చింతపండును తీసుకుని శుభ్రంగా కడగాలి. తర్వాత అందులో తగినన్ని నీళ్లు పోసి నానబెట్టుకోవాలి.చింతపండు నానేలోపు రసంలోకి కావాల్సిన పరిమాణంలో ఎండుకొబ్బరి ముక్కలు/తురుమును సిద్ధం చేసుకుని పెట్టుకోవాలి.ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి నెయ్యి వేసుకోవాలి. అది కరిగి కాస్త వేడయ్యాక మిరియాలను వేసి వేయించుకోవాలి.మిరియాలు చిట్లుతున్నప్పుడు పొట్టు మినపప్పు, ధనియాలు వేసి సన్నని సెగ మీద లో ఫ్లేమ్?లో కాసేపు ఫ్రై చేసుకోవాలి.అవి వేగిన తర్వాత జీలకర్ర వేసి చిట్లనివ్వాలి. అవన్నీ వేగి మంచి సువాసన వస్తున్నప్పుడు చివర్లో రెడీ చేసి పెట్టుకున్న ఎండుకొబ్బరి ముక్కలు/తురుము వేసుకొని కాస్త ఎర్రగా మారే వరకు వేయించుకుని స్టవ్ ఆఫ్ చేసుకోవాలి అనంతరం మిక్సీ జార్ తీసుకుని అందులో వేయించిన మిరియాల మిశ్రమం, కాస్త వాటర్ వేసుకుని కొంచెం బరకగా, పేస్ట్?లా గ్రైండ్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు నానబెట్టుకున్న చింతపండును తీసుకుని చేతితో గట్టిగా పిండుతూ చిక్కని రసాన్ని తీసుకుని పక్కన పెట్టుకోవాలి. నెక్స్ట్ రసం తయారీకి స్టవ్ మీద మిరియాలు వేయించుకున్న కడాయినే పెట్టి అందులో ముందుగా తీసిపెట్టుకున్న చింతపండు రసం పోసుకోవాలి. తర్వాత పసుపు, లీటర్ నీళ్లు, రుచికి తగినంత ఉప్పు వేసుకుని కలిపి హై ఫ్లేమ్? మీద మధ్యమధ్యలో కలుపుతూ ఒక పొంగు వచ్చేంత వరకు మరిగించుకోవాలి. ఆవిధంగా మరిగించుకున్నాక అందులో బెల్లం తురుము, గ్రైండ్ చేసి పెట్టుకున్న మిరియాల పేస్ట్?ను యాడ్ చేసుకుని ఒకసారి బాగా కలుపుకోవాలి. అనంతరం హై ఫ్లేమ్ మీద మరో 3 నుంచి 4 నిమిషాల పాటు బాగా మరగనివ్వాలి. అనంతరం స్టవ్?ను లో ఫ్లేమ్?కి టర్న్? చేసి కాసేపు అలా వదిలేయాలి. ఆలోపు స్టవ్ మరో బర్నర్ మీద తాలింపును రెడీ చేసుకోవాలి. ఇందుకోసం చిన్న కడాయి పెట్టుకుని నెయ్యి వేసుకోవాలి. అది కరిగి కాస్త వేడయ్యాక ఆవాలు వేసి చిట్లనివ్వాలి. ఆ తర్వాత కరివేపాకు, ఇంగువ వేసి కలిపి పోపును చక్కగా వేయించుకోవాలి.తాలింపు మంచిగా వేగిందనుకున్నాక స్టవ్ ఆఫ్ చేసుకుని దాన్ని మరో బర్నర్?పై సన్నని సెగ మీద మరుగుతున్న రసంలో వేసి ఒకసారి అంతా బాగా కలిసేలా మిక్స్ చేసుకోవాలి. ఆపై ఆ మిశ్రమాన్ని ఒక నిమిషం సేపు మరిగించుకుని దింపేసుకుంటే చాలు. అంతే, స్పైసీ స్పీసీగా నోరూరించే కమ్మని "ఉడుపి స్టైల్ మిరియాల రసం" సింపుల్?గా ఇంట్లోనే రెడీ అవుతుంది! మరి, నచ్చితే మీరూ ఓసారి ఈ సీజన్?లో ఇలా మిరియాల రసం చేసుకుని చూడండి. రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది! ఒకవేళ మీరు ఈ రసాన్ని ఎక్కువ మొత్తంలో చేసుకోవాలనుకుంటే ఇంగ్రీడియంట్స్?ను అందుకు అనుగుణంగా పెంచి తీసుకుంటే సరిపోతుంది.

# యువతలో 83 మంది కంటెంట్ క్రియేటర్లే..! ఆ నివేదికలో వెల్లడి



పొద్దున్న వాకింగ్ చేస్తుంటాం.. ఒక దృశ్యం మనల్ని ఆకట్టుకుంటుంది. ఒక సంఘటన మనల్ని కలచి వేస్తుంది. ఎలాగూ స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటుంది కాబట్టి చూసింది చూసినట్టు వీడియో తీసి ఇన్‌స్టాలోనో, యూట్యూబ్‌లోనో, ఫేస్‌బుక్ లోనో పోస్ట్ చేసేస్తుంటాం. ఏం జరిగిందో పూసగుచ్చినట్టు వివరిస్తుంటాం. బస్సులోనో, ట్రైన్‌లోనో జర్నీ చేస్తుంటాం.. హాయ్ అంటూ మొదలయ్యే కొన్ని పలకరింపులు పరిచయాలుగా మారుతుంటాయ్.. ఆ అనుభవాలను అక్షరాలుగా అల్లితే అందమైన కథగానో, పొడిగిస్తూ పోతే నవలగానో మారుతుంది. ఈ విధమైన అనుభవాలే భారత దేశంలో అనేకమందిని కంటెంట్ రైటర్లుగా, క్రియేటర్లుగా మార్చేస్తున్నాయి. యూట్యూబ్ ఇండియా అండ్ స్మిత్ జీగం సంయుక్తంగా విడుదల చేసిన తాజా రిపోర్ట్ కూడా అదే వెల్లడించింది. జెన్ జీలలో 83 మంది తమను తాము ప్రొఫెషనల్ కంటెంట్ క్రియేటర్లుగా మల్చుకుంటున్నారని పేర్కొన్నది. కంటెంట్ పట్ల పెరుగుతున్న ఆసక్తి, మారుతున్న ఆలోచన ఈతరం యువతను ప్రొఫెషనల్ క్రియేటర్లుగా తీర్చి దిద్దడమే కాకుండా, ఇది డిజిటల్ ఎకానమీని 'క్రియేటర్-లెడ్'గా మార్చేస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. దీనిని బట్టి ఆధునిక యువత తమ క్రియేటివ్ ఆలోచనలను కంటెంట్ క్రియేటర్‌గా మల్చుకోవడంలో ఎలాంటి ప్రతిభను కనబరుస్తున్నదో అర్థం చేసుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. తాజా నివేదిక ప్రకారం.. గత సంవత్సరం 91 జెన్ జీలు ఫ్యాన్స్ ఫ్యాన్‌డమ్ యాక్టివిటీస్‌లో పాల్గొనగా, ఇందులో 93 % మంది ఇతర సోషల్ మీడియా వేదికలు కలిగి ఉన్నప్పటికీ, తమ ఆసక్తులు, అభిరుచులు పంచుకోవడానికి, కంటెంట్ క్రియేటింగ్, ప్రజెంటేషన్ కోసం యూట్యూబ్‌ను ప్రధాన వేదికగా ఉపయోగించుకున్నారు. కొత్తగా కంటెంట్ క్రియేటర్లు మారుతున్న వారిలోనూ 62 మంది తమ స్నేహితుల లేదా నచ్చిన క్రియేటర్ల ఫ్యాన్‌డమ్‌లతో ప్రేరణ పొందుతూ తమను తాము ప్రొఫెషనల్ క్రియేటర్లుగా మల్చుకుంటున్నారు. ఇది బలమైన 'నిచ్ డిజిటల్ కమ్యూనిటీల ఆవిరావానికి దారితీస్తోందని, యూజర్ల ఆసక్తికి అనుగుణంగా యూట్యూబ్ క్రియేట్స్, షార్ట్స్, సూపర్ చాట్స్, మెంబర్‌షిప్స్, మర్చ్ ఇంటిగ్రేషన్స్ వంటి టూల్స్ ద్వారా క్రియేటర్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని యూట్యూబ్ ఇండియా డైరెక్టర్ ఇషాన్ జాన్ చటర్జీ పేర్కొన్నారు.

## యూరిన్ రంగు మారుతోందా..?
# కిడ్నీలు డేంజర్లో ఉన్నట్టే !



శరీరంలోని అవయవాలన్నీ సక్రమంగా పనిచేసినప్పుడే మనం ఆరోగ్యంగా ఉండగలుగుతాం. అలాంటి వాటిలో కిడ్నీలు ఒకటి. ముఖ్యంగా రక్తాన్ని వడబోసి అందులోని విషపూరిత వ్యర్థాలను బయటకు పంపడంలో ఇవి కీ రోల్ పోషిస్తాయి. వీటి పనితీరు మందగిస్తే కిడ్నీల వైఫల్యానికి దారితీసి ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి మూత్ర పిండాలు సరిగ్గా పనిచేయడం లేదనే సంకేతాలు లేదా లక్షణాలు కనిపిస్తే అలర్ట్ అవ్వాలంటున్నారు నిపుణులు. అయితే ఆ లక్షణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. యూరిన్ తక్కువగా రావడం : మూత్ర విసర్జన సమయంలో మంటగా అనిపించడం, తరచుగా మరీ తక్కువగా రావడం వంటి సమస్యలను కొందరు పెద్దగా పట్టించుకోరు. అదేదో చిన్న సమస్య అనుకుంటారు. కానీ ఇది తరచుగా రిపీట్ అవుతుంటే మాత్రం జాగ్రత్త పడాల్సిందే. ఎందుకంటే కిడ్నీలు పనితీరు సరిగ్గా లేకపోయినప్పుడు కూడా మూత్రం తక్కువగా రావడం, మంటగా అనిపించడం వంటి లక్షణాలు సంభవిస్తాయి. వీటిని గుర్తిస్తే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలి. రంగు మారడం: సాధారణంగా యూరిన్ తెల్లగా, లేదా కాస్త ఎల్లో కలర్‌గా వస్తూ ఉంటుంది. అయితే ఇది గోధుమ రంగులో వస్తుంటే మాత్రం అనుమానించాల్సిందే అంటున్నారు వైద్య నిపుణులు. కిడ్నీల పనితీరు మందగించినప్పుడు, ఇంటర్నల్ బ్లీడింగ్ వల్ల కూడా ఈ ప్రాబ్లమ్స్ వస్తుంటాయి. నిర్లక్ష్యం చేస్తే కిడ్నీలు డ్యామేజ్ అయ్యే చాన్స్ ఉంటుంది. కాబట్టి లక్షణాలు గుర్తించగానే జాగ్రత్త పడాలని నిపుణులు సూచిస్తున్నారు. పొడి చర్మం : వైద్య నిపుణుల ప్రకారం.. చర్మం పొడిగా మారడానికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే ఎక్కువ పొడిగా ఉండి, తరచుగా దురద వస్తుంటే మాత్రం అది కిడ్నీ డిసీజెస్‌కు సంకేతం కూడా కావచ్చు. దీంతోపాటు మూత్రంలో రక్తం పడటం, మంటగా అనిపించడం, తరచుగా రెడ్, పింక్ బబుల్స్ రావడం కూడా కిడ్నీ వ్యాధులకు సంకేతం అటున్నారు నిపుణులు.వాపు : చేతివేళ్లు, మోకాళ్లు, పిక్కలు, ముఖం వంటి భాగాల్లో కొందరికి వాపు వస్తూ ఉంటుంది. ఎప్పుడో ఒకసారి అంటే ఇది సాధారణ సమస్య అనుకోవచ్చు. కానీ తరచుగా అదే కంటిన్యూ అవుతుంటే మాత్రం కిడ్నీ ప్రాబ్లమ్స్ వల్ల కావచ్చు అంటున్నారు నిపుణులు. అట్లనే దీరకాలంపాటు నిద్రలేమి, రాత్రిళ్లు మధ్య మధ్యలో తరచుగా యూరిన్‌కు వెళ్లాల్సి రావడం, వెళ్లినప్పుడల్లా మంటగా అనిపించడం వంటివి జరుగుతుంటే కూడా కిడ్నీల పనితీరు బాగా లేదని అనుమానించి వైద్య నిపుణులను సంప్రదించాలి. గమనిక : పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. 'దిశ' ధృవీకరించలేదు. మీ అవగాహన కోసం మాత్రమే అందిస్తున్నాం. అనుమానాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించగలరు.

# రోహిత్ శర్మ సూపర్ సెంచరీ
# హిట్ మ్యాన్ జపంతో హోరెత్తిన జైపూర్ స్టేడియం

**విజయ్ హజారే తొలి మ్యాచ్?లోనే శతకం బాదిన రోహిత్ శర్మ- 61 బంతుల్లోనే సెంచరీ పూర్తి- ఫ్యాన్స్ ఫుల్ ఖుష్**



స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ విజయ్ హజారే తొలి మ్యాచ్?లోనే సెంచరీ బాదాడు. సోమవారం జైపూర్ వేదికగా సిక్కింతో జరిగిన మ్యాచ్?లో రోహిత్ 62 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. 237 పరుగుల లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ 94 బంతుల్లో 155 పరుగులు చేశాడు. ఇందులో 18 ఫోర్లు, 9 సిక్స్?లు ఉన్నాయి. రోహిత్ భారీ సెంచరీతో చెలరేగడంతో ముంబయి 30.3 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి టార్గెట్?ను ఛేదించింది. భారీ సెంచరీతో మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించిన రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ దక్కింది. దాదాపు ఏడేళ్ల తర్వాత విజయ్ హజారే మ్యాచ్?లో బరిలోకి దిగిన హిట్?మ్యాన్ తొలి మ్యాచ్?లోనే సెంచరీ సాధించడం విశేషం. కాగా, రోహిత్ లిస్ట్ ఏ వన్డే కెరీర్?లో అతడికి ఇదే వేగవంతమైన సెంచరీ. ఇంతకుముందు 2023లో బంగ్లాదేశ్?పై రోహిత్ 63 బంతుల్లో సెంచరీ చేశాడు. ఇప్పటిదాకా లిస్ట్? ఏ కెరీర్?లో 37 సెంచరీలు సాధించాడు. తాజా సెంచరీతో హిట్?మ్యాన్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో అంతర్జాతీయ వన్డేల్లో 33 సెంచరీలు కాగా, డొమెస్టిక్ కెరీర్?లో ఇది నాలుగో శతకం. తొలుత బ్యాటింగ్ చేసిన సిక్కిం నిరీ?త 50 ఓవర్లలో 7 వికెట్లకు 236 పరుగులు చేసింది. ఇక ఇదే టోర్నీలో రోహిత్ శర్మ ఇంకో మ్యాచ్ కూడా ఆడనున్నాడు. డిసెంబర్ 26న ఉత్తరాఖండ్?తో మ్యాచ్?లో హిట్?మ్యాన్ బరిలో దిగనున్నాడు. రోహిత్ శర్మ సాధించిన వేగవంతమైన లిస్ట్ సెంచరీలు 62 బంతులు ముంబయి సిక్కిం, 2025 జైపూర్ 63 బంతులు భారత్ ఆఫ్ఘనిస్థాన్, 2023 ఢిల్లీ 76 బంతులు భారత్ ఇంగ్లాండ్, 2025 కటక్ 82 బంతులు భారత్ఇంగ్లాండ్, 2018 నాటింగ్‌హామ్ స్టేడియానికి 10 వేల మంది అభిమానులు రోహిత్ ఈ మ్యాచ్?లో ఆడుతుండడంతో స్టేడియం వద్దకు భారీగా ఫ్యాన్స్ చేరుకున్నారు. 3 వేల మందికి స్టేడియంలో అనుమతి ఇవ్వనున్నట్లు తొలుత నిర్వాహకులు ప్రకటించారు. దీంతో ఏకంగా 10 వేలకుపైగా అభిమానులు మైదానం వద్దకు చేరుకున్నారు. దీంతో స్టేడియం వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో దాదాపు అందర్నీ లోపలికి అనుమతించారు. రోహిత్ ఆడుతున్నంతసేపూ ఫ్యాన్స్ 'ముంబయి కా రాజా', 'రోహత్, రోహిత్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విరాట్ కోహ్లీ సెంచరీ మరోవైపు, ఆంధ్ర- ఢిల్లీ మ్యాచ్?లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సైతం శతకంతో అలరించాడు. ఢిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న విరాట్ (131 పరుగులు, 101 బంతుల్లో) సెంచరీ నమోదు చేశాడు. ఆంధ్ర నిర్దేశించిన 299 పరుగుల ఛేదనలో విరాట్ అదిరే బ్యాటింగ్?తో ఆకట్టుకున్నాడు.

# ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్.. ఎందుకు వస్తుంది..? ఏం చేయాలి?



పొట్ట నొప్పి, కడుపులో ఉబ్బరం, గందరగోళంగా అనిపించడం, తిమ్మిరి, అలసట, శక్తిహీనంగా అనిపించడం, మలంలో రక్తం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు తరచుగా కనిపిస్తే అనుమానించాల్సిందే. అంటున్నారు వైద్య నిపుణులు. ఎందుకంటే ఇవి ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ సంకేలు కావచ్చు. కొన్నిసార్లు జ్వరం కూడా వస్తూ ఉంటుంది. హైదరాబాద్‌లో నిర్వహించిన అధ్యయనాల్లో ప్రతీ లక్ష మందిలో సుమారు 50--100 మందికి ఇది ఉన్నట్లు గుర్తించారు. నిజానికిది పేగులు అండ్ జీరా?శయంలో దీరకాలిక వాపు (ఇన్‌ఫ్లమేషన్) కలిగించే వ్యాధుల సమూహం. క్రోన్స్ డిసీజ్, అలాగే అల్సరేటివ్ కోలైటిస్ అనే రెండు ప్రధాన రకాలుగా ఉంటుంది. కంటెంట్ క్రియేటర్లే..! ఆ నివేదికలో వెల్లడి ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ ఒకప్పుడు పాశ్చాత్య దేశాల్లోనే ఎక్కువగా కనిపించేది.. కానీ ఇటీవలి దశాబ్దాల్లో భారతదేశంలో కూడా ఈ వ్యాధి వేగంగా పెరుగుతోంది. ఇండియన్ సొసైటీ ఆఫ్ గాస్ట్రోఎంటరాలజీ నివేదిక ప్రకారం.. దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాలలో ఈ వ్యాధి మరింత ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఈ కేసులు అధికంగా ఉండటానికి జీవనశైలిలో మార్పులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవడం, ఒత్తిడి ప్రధాన కరణమని చెప్పవచ్చు.

## ఎందుకు వస్తుంది?

ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ అనేది జన్యుపరమైన కారణాలు, రోగనిరోధక వ్యవస్థలో లోపాలు, పర్యావరణ కారకాలు, అలాగే పేగులోని బ్యాక్టీరియా వీ అసాధారణ ప్రతిస్పందనల కలయిక వల్ల వస్తుంది. రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఆరోగ్యకరమైన ప్రేగు కణాలపై దాడి చేయడం వల్ల దీరకాలిక వాపు ఏర్పడుతుంది. అంటే రోగనిరోధక వ్యవస్థ ప్రేగులలోని సాధారణ బ్యాక్టీరియాను హానికరమైనవిగా భావించి, వాటిని నిర్మూలించే క్రమంలో సొంత ప్రేగు కణజాలాన్ని దెబ్బతీస్తుంది. కుటుంబంలో ఎవరికైనా ఈ వ్యాధి ఉంటే కూడా వారసులకు వచ్చే అవకాశం.

## లక్షణాలుజి

ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ లక్షణాల విషయానికి వస్తే.. వ్యక్తి నుంచి వ్యక్తికి భిన్నంగా ఉండవచ్చు. తరచుగా డయేరియా వేధిస్తుంది. చాలా సందరాల్లో ఇది రక్తస్రావంతో కూడి ఉంటుంది. అలాగే పొట్ట నొప్పి, బరువు తగ్గడం, అలట, శక్తిహీనత, కొన్ని కొన్నిసార్లు జ్వరం, పిల్లల్లో అయితే శారీరక పెరుగుదలలో ఆలస్యం వంటివి కనిపిస్తాయి. హిళల్లో ఇర్రెగ్యులర్ పీరియడ్స్ వంటివి ఉండవచ్చు.

## నిర్ధారణజి

ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్‌ను కచ్చితంగా నిర్ధారించేందుకు వివిధ మెడికల్ టెస్టులు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా వాపు, రక్తహీనత గుర్తించేందుకు రక్తపరీక్షలు అవసరం. బ్యాక్టీరియల్ ఇనాక్షన్లు ఖరారు చేయడానికి, కాల్ ప్రొటెక్టివ్ వంటి మార్కర్లను చూడటానికి స్టూల్ టెస్ట్ ఉంటుంది. పేగుల అంతరాన్నీ నేరుగా పరిశీలించేందుకు కొలొనోస్కోపీ అవసరం. పేగుల నుంచి శాంపిల్స్ తీసి పరిశీలించడానికి బయోప్సీ టెస్ట్ అవసరం. అలాగే అవసరాన్ని బట్టి సిటి స్కాన్ లేదా ఎంఆర్ఐ టెస్టులను కూడా రిఫర్ చేస్తారు.

## నివారణ-చికిత్స

దీనికి జన్యుపరమైన కారణాలు ఉంటాయి కాబట్టి ఐబీడీని పూర్తిగా నివారించలేం. కానీ రిస్క్ తగ్గించడానికి సిగరెట్ స్మోకింగ్ మానేయడం, మందులు (ఇబుప్రోఫెన్ వంటివి) అవాయిడ్ చేయడం చాలా ముఖ్యం. అలాగే ఒత్తిడి నిర్వహణ కోసం మెడిటేషన్, ఎక్సర్‌సైజ్, థెరపీ వంటివి చేయాలి. పెద్ద మొత్తంలో ఒకేసారి కాకుండా తక్కువ తక్కువ ఎక్కువసార్లు హెల్తీ మీల్స్ తినడం, ఆల్కహాల్, కెఫిన్, డైరీ, గ్రీజీ ఫుడ్స్ అవాయిడ్ చేయడం, వ్యాక్సినేషన్స్ తీసుకోవడం నివారణంలో భాగమని చెప్పవచ్చు. నివారణ ద్వారా తగ్గకపోతే వైద్య నిపుణులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి.

## లిగమనిక :

పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. 'దిశ' ధృవీకరించలేదు. అనుమానాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించగలరు.

# మహిళా క్రికెటర్ల మ్యాచ్ ఫీజులు భారీగా పెంపు- అప్పుడెంత? ఇప్పుడెంత?

**బలపడనున్న క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్న అమ్మాయిల ఆర్థిక భద్రత- ఫీజులను రెట్టింపుకన్నా ఎక్కువగా పెంచిన బీసీసీఐ**



దేశవాళీ క్రికెట్‌లో మహిళా క్రికెటర్లకు బీసీసీఐ గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా క్రికెటర్లు, మ్యాచ్ అధికారుల ఫీజులను రెట్టింపుకన్నా ఎక్కువగా పెంచింది. దీంతో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్న అమ్మాయిల ఆర్థిక భద్రత మరింత బలపడనుంది. ఇటీవల భారత్ తొలిసారిగా మహిళల వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకోవడం చారిత్రక ఘట్టంగా నిలిచిన నేపథ్యంలో కీలక నిర?యాన్ని బీసీసీఐ తీసుకుంది. ఈ పెంపుదలను బోర్డు అపెక్స్ కౌన్సిల్ అధికారికంగా ఆమోదం తెలిపింది.

## రెట్టింపుకు పైగా పెరుగుదల

సవరించిన చెల్లింపు విధానం ప్రకారం మహిళల దేశవాళీ టోర్నీల్లో పాల్గొనే ఆటగాళ్లకు భారీగా ఫీజులు పెరిగాయి. సీనియర్ మహిళల దేశవాళీ వన్డే టోర్నమెంట్‌తో పాటు బహుళ రోజుల టోర్నీల్లో తుది జట్టులో చోటు దక్కించుకున్న ప్లేయర్లకు రోజుకు రూ.50 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం రూ.20 వేలు మాత్రమే ఉండేది. ఇక రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు అందించనున్నారు. అంటే గతంతో పోలిస్తే రెట్టింపుకు పైగా పెరుగుదల నమోదైంది. అలాగే జాతీయ స్థాయి మహిళల టీ20 టోర్నీల్లోనూ ఫీజులు గణనీయంగా పెరిగాయి. ఈ టోర్నీల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లిస్తారు. రిజర్వ్‌లకు రోజుకు రూ.12,500 ఇవ్వనున్నారు. ఈ విధంగా అన్ని ఫార్మాట్లలో ఆడే అగ్రశ్రేణి మహిళా క్రికెటర్లు ఒక సీజన్‌లో రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇది మహిళా క్రికెటర్లకు పెద్ద ఊరటగా మారనుంది.

## మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని!

యువ క్రికెటర్లను కూడా బీసీసీఐ మర్చిపోలేదు. అండర్-23, అండర్-19 విభాగాల్లో ఆడే మహిళా క్రికెటర్లకు కూడా మ్యాచ్ ఫీజులు పెంచింది. ఈ విభాగాల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లించనున్నారు. రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.12,500 అందిస్తారు. చిన్న వయసులోనే క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుంటున్న అమ్మాయిలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మరోవైపు దేశవాళీ క్రికెట్‌లో కీలక పాత్ర పోషించే మ్యాచ్ అధికారుల ఆదాయాన్ని కూడా బీసీసీఐ పెంచింది. అంపైర్లు, రిఫరీలకు రోజుకు రూ.40 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇక నాకౌట్ మ్యాచ్‌లకు అయితే మ్యాచ్ ప్రాధాన్యతను బట్టి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజు ఉంటుంది. దీని ప్రకారం ఒక అంపైర్ రంజీ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌కు సుమారు రూ.1.60 లక్షలు సంపాదిస్తారు. అదే నాకౌట్ మ్యాచ్‌లకు అయితే రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆర్జించే అవకాశం ఉంటుంది.

## భవిష్యత్తుకు బలమైన పునాది

మొత్తంగా చూస్తే మహిళల క్రికెట్‌కు బీసీసీఐ పెద్ద పీట వేస్తున్నట్లు ఈ నిర?యం స్పష్టంగా చెబుతోంది. మ్యాచ్ ఫీజుల పెంపుతో మహిళా క్రికెటర్లకు ఆర్థిక భరోసా పెరగడమే కాకుండా, దేశవాళీ స్థాయిలో మరిన్ని యువతులు క్రికెట్ వైపు ఆకర్షితులయ్యే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. మహిళల ప్రపంచకప్ విజయం తర్వాత తీసుకున్న ఈ నిర?యం, భారత మహిళల క్రికెట్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

మరోవైపు, ఇటీవల ముగిసిన అండర్-19 ఆసియా కప్‌లో ఆయుష్ మాత్రే నేతృత్వంలోని భారత జట్టు వరుసగా అన్ని మ్యాచ్‌లు గెలిచి కీలకమైన టైటిల్ పోరులో తడబడింది. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ 191 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఈ విషయాన్ని బీసీసీఐ సీరియస్‌గా తీసుకుంది. ఇటీవల అండర్-19 జట్టు ప్రదర్శనపై సోమవారం ఆన్‌లైన్‌లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో బోర్డు సభ్యులు చర్చించారు. టీమ్ పెరామెన్స్‌పై సమీక్ష అవసరమని నిర?యించారు.

# రెయిన్‌బో హాస్పిటల్స్‌లో అరుదైన శస్త్రచికిత్స..
# ల్యాప్రోస్కోపిపై డాక్టర్ మానస కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని బర్త్‌రైట్ బై రెయిన్‌బో హాస్పిటల్స్ వైద్యులు అరుదైన ఘనత సాధించారు. 26 ఏళ్ల యువతి గరాశయం నుండి సుమారు 2.7 కిలోల బరువున్న 11 పెద్ద ఫైబ్రాయిడ్లను అత్యాధునిక లాప్రోస్కోపిక్ పద్ధతిలో విజయవంతంగా తొలగించారు. యువతి భవిష్యత్తులో తల్లి అయ్యే అవకాశాన్ని కాపాడుతూ, గరాశయానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఈ శస్త్రచికిత్స నిర్వహించడం విశేషం. ఈ సందరరేగా డాక్టర్ మానస బద్వెలి మాట్లాడుతూ "ఇది చాలా క్లిష్టమైన కేసు. యువతి వయస్సు దృష్ట్యా ఆమె గరాశయాన్ని కాపాడటం మాకు అత్యంత ప్రాధాన్యత. ల్యాప్రోస్కోపిక్ పద్ధతి ద్వారా తక్కువ రక్తస్రావం, తక్కువ నొప్పి, వేగంగా కోలుకునే అవకాశం కలుగుతుంది. శస్త్రచికిత్స అనంతరం సదరు యువతి పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు" అని తెలిపారు.

## లాప్రోస్కోపీ తో అదుతేం:

బాధిత యువతి గత కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పి, అధిక రక్తస్రావంతో బాధపడుతోంది. పరీక్షించిన వైద్యులు ఆమె గరాశయంలో భారీ కణితులు ఉన్నట్లు గుర్తించారు. వీటి కారణంగా ఆమె గరాశయం ఎనిమిది నెలల గరిణీ పరిమాణానికి పెరిగింది. ఇందులో మూడు కణితులు కర్బూజ పండు అంత పెద్దవిగా ఉండగా, మిగిలినవి మోసంబి కాయ పరిమాణంలో ఉన్నాయి. సాధారణంగా ఇంత పెద్ద కణితులు ఉన్నప్పుడు ఇతర ఆసుపత్రులు ఓపెన్ సర్జరీ చేయాలని సూచిస్తాయి. అయితే, బర్త్‌రైట్ బై రెయిన్‌బో హాస్పిటల్స్‌లోని సీనియర్ గైనకాలజిస్ట్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ మానస బద్వెలి నేతృత్వంలోని బృందం సవాలును స్వీకరించి, కేవలం చిన్న రంధ్రాల ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. హై-రిజల్యూషన్ ఎంఆర్ఐ స్కాన్ ద్వారా కణితుల స్థానాన్ని కచ్చితంగా గుర్తించి, అత్యంత జాగ్రత్తగా వాటిని తొలగించారు.

## లాప్రోస్కోపి ప్రయోజనాలు:

కోత చిన్నదిగా ఉండటం వల్ల శస్త్రచికిత్స తర్వాత నొప్పి చాలా తక్కువగా ఉంటుంది. రోగులు చాలా త్వరగా తమ దైనందిన పనులకు తిరిగి వెళ్లవచ్చు. చర్మంపై పెద్ద గాయాలు ఉండవు, సౌందర్య పరంగా కూడా ఇది మేలైనది. రక్తస్రావం, ఇనాక్షన్ వచ్చే ప్రమాదం చాలా తక్కువ. మహిళల్లో గరాశయ ఫైబ్రాయిడ్ల పట్ల అవగాహన అవసరమని, సరైన సమయంలో గుర్తిస్తే అత్యాధునిక చికిత్సలతో గరాశయాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు సూచించారు.

# వింటర్‌లో మూడ్ స్వింగ్స్..!
# బయటపడాలంటే తీసుకోవాల్సిన ఆహారాలివే..



ఇతర సీజన్లతో పోలిస్తే వింటర్‌లో ఎక్కువమంది పొద్దున్నే మూడ్ స్వింగ్స్ ఎదుర్కొంటుంటారు. చల్లని వాతావరణం, వ్యాయామాలు తగ్గడం, ఉదయంపూట ఎండ తగలకపోవడం, శరీరంలో విటమిన్ డి లోపించడం వంటివి ఇందుకు కారణం అవుతుంటాయి. ఇక ఒంటరిగా ఉండేవారైతే మరింత ఎక్కువగా మానసిక ఇబ్బందులను ఎదుర్కొనే చాన్సెస్ ఉంటాయి. దిగాలుగా అనిపించడం, చిన్న విషయానికే అతిగా ఊహించుకొని బాధపడటం వంటి ప్రతికూల మానసిక పరిస్థితులు కూడా వేధిస్తుంటాయి. అయితే కొన్ని రకాల ఆహారాలు తీసుకోవడం ద్వారా ఇలాంటి మూడ్ స్వింగ్స్ నుంచి బయటపడవచ్చు అంటున్నారు మానసిక ఆరోగ్య నిపుణులు. అవేమిటో చూద్దాం.

## డార్క్ చాక్లెట్ :

ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనోల్స్ పుష్కలంగా ఉండే ఆహారాల్లో డార్క్ చాక్లెట్ ఒకటి. దీనిని తినడంవల్ల బాడీలో సెరటోనిన్ హార్మోన్ లెవల్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చలికాలంలో తినడంవల్ల ఒత్తిడి, ఆందోళన, ఒంటరితనం వంటి భావాల నుంచి బయటపడవచ్చు. నేరుగా తినడానికి ఇష్టపడని వారు ఓట్స్, కాఫీ, హెల్తీ డ్రింక్స్‌లోనూ దీనిని కలిపి తీసుకోవచ్చు. దీనివల్ల మనసు ఉల్లాసంగా, ఉత్సాహంగా మారుతుంది.

## నట్స్ అండ్ సీడ్స్ :

శరీరానికి మేలు చేసే పోషకాలకు మూలం కాబట్టి బాదం, జీడిపప్పు, వాల్ నట్స్, అట్లనే సన్ ఫ్లవర్ సీడ్స్, గుమ్మడి విత్తనాలు, ఇతర తినగలిగే కాయగూరల గింజలు ఆహారంలో భాగంగా తీసుకుంటే మూడ్ స్వింగ్స్ తగ్గుతాయి. హ్యాపీనెస్ ఏర్పడుతుంది. ఎందుకంటే ఇవన్నీ సెరోటోనిన్ హార్మోన్‌ను పెంచుతాయి. అలాగే వీటిలోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

## అరటి పండ్లు, ఓట్స్ ఫ్యాటీఫిష్ :

ప్రతీ సీజన్‌లో అందుబాటులో ఉండే ముఖ్యమైన ఫలాల్లో అరటి పండ్లు ఒకటి. వీటిలో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. చలికాలంలో తరచుగా తినడంవల్ల ఫీల్ గుడ్ హార్మోన్లుగా పేర్కొనే డొపమైన్, అలాగే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో మీరు సంతోషంగా ఉండగలుగుతారు. అలాగే ఓట్స్‌లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి వీటిని ఆహారంగా తీసుకుంటే నీరసం, బద్ధకం పోతాయి. మానసిక పరిస్థితి మెరుగు పడుతుంది. బ్యాడ్ మూడ్ స్వింగ్స్‌ను పోగొట్టే ముఖ్యమైన ఆహారాల్లో ఫ్యాటీ ఫిషెస్ కూడా ముఖ్యమైనవి. ముఖ్యంగా సాల్మోన్, టునా వంటి చేపల్లో ఒమేగా -3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన భావాలను దూరం చేస్తాయి. స్ట్రా బెర్రీ, బ్లూ బెర్రీ, బ్లాక్ బెర్రీ వంటివి కూడా ప్రతికూల మానసిక స్థితిని పోగొడతాయి. హ్యాపీనెస్‌ను పెంచుతాయి.

# 2025 లో కూడా ఆమెనే బోణి కొట్టబోతోందా?

2024 లో కూడా ఆమెనే బోణి కొట్టబోతోందా?

రస్తుతం ఇండియాలోనే నెంబర్ వన్ హీరోయిన్ గా దూసుకుపోతున్న దీపికా పదుకొనే ఒక్కో సినిమాకి 15 కోట్ల పైనే రెమ్యునరేషన్ తీసుకుంటోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే గురించి తెలిసిందే. ప్రస్తుతం బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఈ ముద్దుగుమ్మ త్వరలోనే ప్రభాస్ 'కల్కి' సినిమాతో టాలీవుడ్ కి హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇక ఈ ఏడాది బాలీవుడ్ లో రెండు భారీ హిట్స్ కూడా అందుకుంది. ప్రస్తుతం ఇండియాలోనే నెంబర్ వన్ హీరోయిన్ గా దూసుకుపోతున్న దీపికా పదుకొనే ఒక్కో సినిమాకి 15 కోట్ల పైనే రెమ్యునరేషన్ తీసుకుంటోంది. ఇండియాలో ఈ రేంజ్ రెమ్యునేషన్ తీసుకుంటున్న ఏకైక హీరోయిన్ కూడా ఈమెనే కావడం విశేషం. ఇక 2023లో దీపిక షారుక్ ఖాన్ సరసన పఠాన్, జవాన్ వంటి సినిమాల్లో నటించి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. వీటిలో పఠాన్ 2023 జనవరి 25న విడుదలైంది. ఈ ఇయర్ బాలీవుడ్ లో ఫస్ట్ సక్సెస్ అందుకున్న సినిమా ఇదే. దాంతో 2023లో మొదటి బ్లాక్ బస్టర్ అందుకున్న హీరోయిన్ అనిపించుకుంది దీపికా పదుకొనే. - హీరో షాకింగ్ ట్రాన్సఫర్మేషన్ సర్ ప్రైజింగ్ ! అయితే 2024 లో కూడా దీపిక ఇదే రిపీట్ చేయబోతోంది. 2024 ఆరంభంలో దీపికా పదుకొనే నటించిన సినిమానే బాక్స్ ఆఫీస్ వద్ద బోణి కొట్టబోతోంది.

2024 జనవరిలో బాక్సాఫీస్ వద్ద పలు సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. వీటిలో బాలీవుడ్ నుంచి కొత్త ఏడాదిలో విడుదలవుతున్న మొదటి సినిమా 'ఫైటర్'. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25న విడుదల కానుంది. ఈ సినిమాలో దీపిక పదుకొనే ఫిమేల్ లీడ్ గా నటిస్తోంది. - చిత్తూరు బ్యూటీ సత్తా చాటేనా? ఈ ఏడాది రిపబ్లిక్ డే కి 'పఠాన్' తో సక్సెస్ అందుకున్న దీపిక వచ్చే ఏడాది అదే రిపబ్లిక్ డే రోజున 'ఫైటర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందులో షారుక్ ఖాన్ హీరో అయితే ఇందులో హృతిక్ రోషన్ హీరో. అయితే రెండు సినిమాల్లో డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్, హీరోయిన్ దీపికా పదుకొనే మాత్రం కామన్. కాగా ఫైటర్ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ అందుకుకున్నాయి. ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే మళ్లీ కొత్త ఏడాదిలో బాలీవుడ్ నుంచి తొలి హిట్ దీపిక పదుకొనే ఖాతాలోనే పడేట్లు కనిపిస్తోంది. ఇక ఈ సినిమాలో దీపిక ఎయిర్ ఫోర్స్ ఈ చెందిన వార్ పైలట్ గా కనిపించనుంది. సినిమాలో ఓ వైపు గ్లామర్ వలకబోస్తూనే మరోవైపు సోల్జర్ గా భారీ విన్యాసాలు చేయబోతుంది. ఫైటర్ కూడా సక్సెస్ అయితే బాలీవుడ్ లో వరుసగా రెండేళ్లు ఈ హీరోయిన్ దే హవా అని చెప్పొచ్చు.



## ఆషికి 3'లో 'యానిమల్'
# బ్యూటీ జాక్ పాట్



ఇంతలోనే ఇప్పుడు త్రిప్తీకి మరో అద్భుతమైన అవకాశం దక్కింది. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ ఆషిఖిలో తదుపరి భాగంలో నటించే అవకాశం తనను వెతుక్కుంటూ వచ్చింది. సందీప్ వంగా 'యానిమల్' విడుదలకు ముందు త్రిప్తీ డిమ్రీ ఎవరో ఎవరికీ తెలీదు. అంతగా పాపులర్ నటి కానే కాదు. భారతీయ %ఔు% స్పేస్‌లో తెలిసిన నటి మాత్రమే. కానీ రణబీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం విడుదలైన తర్వాత ఈ బ్యూటీ మాస్‌లో ప్రజాదరణ పొందడమే కాకుండా కొత్త జాతీయ క్రష్‌గా మారింది. యానిమల్ లో జోయాగా త్రిప్తీ నటనకు మంచి పేరొచ్చింది. త్రిప్తీకి రక్తి కట్టించే సన్నివేశాలలో రణబీర్‌తో నటించే అవకాశం వచ్చింది. - హీరో షాకింగ్ ట్రాన్సఫర్మేషన్ సర్ ప్రైజింగ్ ! ఓవర్ నైట్‌లో సీన్ అంతా మారిపోయింది. త్రిప్తి దిమ్రీ ఇప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల జాబితాలో చేరిపోయింది. సందీప్ వంగానే తెరకెక్కించే తదుపరి చిత్రం స్పిరిట్ లో ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన అవకాశం దక్కించుకుందని కూడా టాక్ వినిపిస్తోంది. వరుసగా అగ్ర హీరోల సరసన అవకాశాలొస్తున్నాయి. టాలీవుడ్ ఇప్పటికే ఈ భామకు గ్రాండ్ వెల్ కం చెప్పేస్తోందని గుసగుస వినిపిస్తోంది. ఇంతలోనే ఇప్పుడు త్రిప్తీకి మరో అద్భుతమైన అవకాశం దక్కింది. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ ఆషిఖిలో తదుపరి భాగంలో నటించే అవకాశం తనను వెతుక్కుంటూ వచ్చింది. ఆషిఖి 3లో కార్తిక్ ఆర్యన్ సరసన త్రిప్తీ డిమ్రీ సంతకం చేసిందనేది తాజా సమాచారం. ఇది 2024లో మోస్ట్ అవైటెడ్ రొమాంటిక్ డ్రామా కానుంది. ఈ చిత్రానికి అనురాగ్ బసు దర్శకత్వం వహించనున్నారు. ఆషికీ ఫ్రాంచైజీ మూడవ చిత్రంలో కథానాయిక కోసం చాలా కాలం నుండి అన్వేషణ కొనసాగుతోంది. పలువురు భామలు నటిస్తారని ప్రచారం కూడా సాగింది. కానీ చివరకు త్రిప్తీ ఎంపికతో సెర్చ్ ముగిసింది. నిజంగానే ఈ సినిమా త్రిప్తీ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుందని ఆషిఖి ఫ్రాంఛైజీ ఫ్యాన్స్ భావిస్తున్నారు. - చిత్తూరు బ్యూటీ సత్తా చాటేనా? ఆషిఖి మొదటి చిత్రం 1990లో విడుదలైంది. ఇందులో ఇద్దరు కొత్తవారు నటించారు. ఆ ఇద్దరూ ఓవర్ నైట్ సెన్సేషన్స్ గా మారారు. రాహుల్ రాయ్ - అను అగర్వాల్ జంటకు మంచి పేరొచ్చింది. ఈ సినిమా ఊహించని మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. రెండవ చిత్రం ఆషిఖి 2 చాలా సంవత్సరాల తర్వాత 2013లో వచ్చింది. ఇందులో ఆదిత్య రాయ్ కపూర్ -శ్రద్ధా కపూర్ జంటగా నటించారు. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ఇందులో నటించిన ఆదిత్య, శ్రద్ధా ఇద్దరి లైఫ్ మారిపోయింది. ముఖ్యంగా శ్రద్ధా కపూర్ కెరీర్ ఒక్క సారిగా టేకాఫ్ తీసుకుంది. అనంతరం స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. ఆషికీ 3తో ఇప్పుడు త్రిప్తీ కెరీర్ కూడా అమాంతం మారిపోనుందని అభిమానులు భావిస్తున్నారు. కార్తీక్- త్రిప్తీ మధ్య కెమిస్ట్రీని చూడటం ఆసక్తికరంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. పెద్ద తెరపై చెలరేగి రొమాంటిక్ సీన్స్ లో నటించగలిగే త్రిప్తీ, లవ్ మేకింగ్ సీన్లలో జీవిస్తుందని కూడా యూత్ ఊహిస్తున్నారు. త్రిప్తీ చేరికతో ఇప్పుడు ఆషిఖి 3 కి కూడా ఊపొచ్చిందని భావిస్తున్నారు.

# సంక్రాంతి 'టికెట్' ట్విస్ట్.. పరిస్థితి ఎలా ఉండబోతోంది?

రాబోయే 2026 సంక్రాంతి బాక్సాఫీస్ రేస్ నెవ్వర్ బిఫోర్ అనేలా ఉండనున్నట్లు అర్థమవుతోంది. ఒకవైపు ప్రభాస్, చిరంజీవి వంటి అగ్ర హీరోలు, మరోవైపు రవితేజ, శర్వానంద్, నవీన్ పోలిశెట్టి వంటి మిడ్ రేంజ్ హీరోలు బరిలో దిగుతున్నారు. అయితే ఈసారి పోటీ కేవలం కంటెంట్ పరంగానే కాదు, టికెట్ రేట్ల విషయంలోనూ ఆసక్తికరంగా మారింది. పెద్ద సినిమాలు టికెట్ హైక్స్ కోసం చూస్తుంటే, చిన్న హీరోలు మాత్రం రెగ్యులర్ ప్రైజులకే మొగ్గు చూపుతున్నారు. ఇదే ఇప్పుడు పెద్ద సినిమాలకు అసలైన షాక్ ఇచ్చేలా ఉంది. మొత్తం అందరికి ఇచ్చి పడేసాడు ... 'ధురంధర్' డైరెక్టర్ స్ట్రాంగ్ కౌంటర్! ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్', చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాలు భారీ బడ్జెట్ తో తెరకెక్కినవి. కాబట్టి ఈ సినిమాలకు టికెట్ రేట్ల పెంపు అనేది అవసరమే. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల నుంచి వీరు స్పెషల్ పర్మిషన్లు, రేట్ల పెంపు కోరుకుంటున్నారు. సంక్రాంతి సీజన్ కాబట్టి ఫ్యాన్స్ ఎంత రేటైనా పెట్టి చూస్తారు అనేది నిర్మాతల నమ్మకం. కానీ సామాన్య ప్రేక్షకుల పరిస్థితి వేరు. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి', నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు' చిత్రాలు రెగ్యులర్ టికెట్ రేట్లకే వెళ్లాలని నిర?యించుకున్నట్లు టాక్ వస్తోంది. సంక్రాంతికి ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాలకు వెళ్లడం ఆనవాయితీ. ఐదుగురు కలిసి సినిమాకు వెళ్లాలంటే, టికెట్ రేట్లు తక్కువగా ఉండటమే సేఫ్. ఈ సింపుల్ లాజిక్ ని పట్టుకునే ఈ ముగ్గురు హీరోలు సేఫ్ గేమ్ ఆడుతున్నారు. మరణశిక్షకు కూడా రెడీగానే ఉన్నా: శివాజీ పెద్ద సినిమాలకు రేట్లు పెంచితే, ఆ భారం సామాన్యుడి జేబు మీద పడుతుంది. అదే సమయంలో పక్కన తక్కువ రేటుకే మంచి ఎంటర్టైన్మెంట్ దొరుకుతుందంటే ఆడియెన్స్ అటువైపే మళ్లే ఛాన్స్ ఎక్కువ. ముఖ్యంగా శర్వా, నవీన్, రవితేజ సినిమాలు అవుట్




అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్లు కాబట్టి, మధ్యతరగతి ఫ్యామిలీస్ కి ఇవే ఫస్ట్ ఛాయిస్ అయ్యే అవకాశం ఉంది. ఒకవేళ పెద్ద సినిమాలకు ఏమాత్రం మిక్స్ టాక్ వచ్చినా, ఆ ప్రభావం టికెట్ రేట్ల వల్ల రెట్టింపు అవుతుంది. అదే టైమ్ లో చిన్న సినిమాలకు గనక పాజిటివ్ టాక్, మంచి మౌత్ టాక్ వస్తే మాత్రం, తక్కువ టికెట్ రేటు అనే అస్త్రంతో అవి బాక్సాఫీస్ ను కొల్లగొట్టేస్తాయి. గతంలో కూడా ఇలాంటి స్ట్రాటజీతో చిన్న సినిమాలు సంక్రాంతి విన్నర్లుగా నిలిచిన చరిత్ర ఉంది. ఏదేమైనా స్టార్ హీరోలు ఓపెనింగ్స్, హైక్స్ మీద ఆధారపడితే.. యంగ్ హీరోలు మాత్రం అందుబాటు ధరలు, కంటెంట్ మీద నమ్మకం పెట్టుకున్నారు. టికెట్ రేటు తగ్గించి సామాన్యుడికి దగ్గరవ్వాలనే ఈ స్ట్రాటజీ వర్కవుట్ అయితే మాత్రం, సంక్రాంతికి అసలైన విన్నర్లు వీళ్ళే అవుతారు. మరి ఈ టికెట్ వార్ లో చివరికి ఎవరు గెలుస్తారో చూడాలి.

# నోరా అలా నోరూరించొద్దు ప్లీజ్!



బాలీవుడ్ ఐటం బాంబ్ నోరా పటేహీ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు బాలీవుడ్ ఐటం బాంబ్ నోరా పటేహీ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిష్ ఎంపికలతో పాటు...అంతే హాట్ గానూ సోషల్ మీడియాని వెడెక్కించడంలో చొరవ తీసుకుంటుంది. ఫ్యాషన్ ఎంపికల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేకతని చాటుతుంది. తాజాగా మరోసారి స్టైల్ కా బాప్ అనిపించే ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా డిజైన్డ్ దుస్తుల్లో అమ్మడి మురిపాలు చూస్తుంటే? ఖంగు తినాల్సిందే. నోరా న్యూ లుక్ కుర్ర కారుని అలా నోరురూస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. నోరా పింక్ వన్-పీస్ డ్రెస్ పై డెనిమ్ జాకెట్‌ను ధరించి వెనుక భాగంలో క్రాక్ అని స్టిక్చింగ్ చేసి ఉంది. అమ్మడి ముక్కుకు సన్నని పుడక..చెవిపోగులు -బ్లాక్ బెల్ట్‌తో స్టైలిష్ గా ముస్తాబైంది. చేతికి ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది నోరాని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఇక అమ్మడి కిల్లర్ లుక్ అయితా ఖల్లాసే. ఆ రేంజ్ లుక్ తో కుర్రాళ్లని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. - సలార్ : వీక్ డేస్ లో బెనిఫిట్ షోలు ఏంటో? హౌస్ ఫుల్ ఏంటో? అమ్మడి ఫాలోవర్లు నోరా లుకింగ్ స్టైల్ గురించే ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక నోరా పటేహీ అత్యుత్తమ డ్యాన్స్ మూవ్‌లను గురించి చెప్పాల్సిన పనిలేదు. దిల్బార్.. ఓ సాకి సాకీ, గర్మీ - నాచ్ మేరీ రాణి వంటి హిట్ పాటలతో బాలీవుడ్ లో ఓ ట్రెండ్ సృష్టించింది. అమ్మడికి నెట్టింట అసాధారణమైన ఫాలోయిం గ్ ఉంది. 33 మిలియన్లకు పైగా ఫాలోవర్లని కలిగి ఉంది. ప్రస్తుతం నోరా ఫతేహి స్పోర్ట్స్ యాక్షన్ చిత్రం క్రాక్ లో నటిస్తోంది. ఇటీవలే ఆ సినిమా షూటింగ్ పూర్తి చేసింది. ఇందులో విద్యుత్ జమ్‌వాల్.. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ - అర్జున్ రాంపాల్ నటిస్తున్నారు. ఆదిత్య దత్ దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ఇంత బోల్డ్ గా మాట్లాడొద్దు శ్రీలీల...!



మహేష్ బాబు కు జోడీగా గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం సొంతం చేసుకుంది. టాలీవుడ్ ప్రేక్షకులకు కొత్త 'పెళ్లి సందడి' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. మొదటి సినిమా డిజాస్టర్ అయినా కూడా లక్కీగా టాలీవుడ్ లో మంచి ఆఫర్లు దక్కాయి. ధమాకా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం వల్ల శ్రీలీల ఒకే సారి డజను సినిమా ఆఫర్లను సొంతం చేసుకుంది. మహేష్ బాబు కు జోడీగా గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం సొంతం చేసుకుంది. ఆ మధ్య బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ పడటంతో స్లో అయిన శ్రీలీల మళ్లీ స్పీడ్ పెంచింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ప్రస్తుతం ఈమె చేతిలో నాలుగు అయిదు సినిమాలు ఉన్నాయట.కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా తమిళంలో కూడా ఈ అమ్మడు సినిమాలు చేస్తుంది. కన్నడంలో

ఈ అమ్మడికి పెద్ద హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వస్తున్నాయని సమాచారం అందుతోంది. మొత్తానికి శ్రీలీల బిజీ బిజీగా ఉంది. తాజాగా ఈ అమ్మడు ఒక చిట్ చాట్ లో ఆసక్తికర విషయాలను వెల్లడించి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. కెరీర్ లో ఇంతగా సక్సెస్ అవ్వడానికి కారణం ఏంటి, మీరు పాటించే ప్రణాళికలు ఏంటి అన్నట్టుగా ప్రశ్నించిన సమయంలో అలాంటివి ఏమీ లేవు అన్నది. భవిష్యత్తు గురించి పెద్ద పెద్ద ప్రణాళికలు వేసుకుంటూ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు ని ప్లాన్ చేయడం అనేది నాకు తలకు మించిన భారం. అందుకే అలాంటి భారంను మోయకుండా ప్రస్తుతంను ఎంజాయ్ చేస్తాను. ఇప్పటికిప్పుడు ఏం చేస్తే బాగుంటుంది అనేది నేను ఆలోచిస్తాను. అందుకే వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తాను. సినిమాల పట్ల నాకు ఉన్న అభిరుచి, నా ఆసక్తులతో పాటు నా డాన్స్ నన్ను ఇక్కడి వరకు తీసుకు వచ్చాయంది. అయితే కొందరు మాత్రం ఈమె మాటలను తప్పుబడుతున్నారు. మరీ ఇంత బోల్డ్ గా మాట్లాడటం సరి కాదు. నేను చాలా కష్టపడ్డాను, చాలా వ్యూహాత్మకంగా ఇండస్ట్రీలో అడుగు పెట్టి సినిమాలు చేస్తున్నాను అన్నట్లుగా ఇతర హీరోయిన్స్ మాదిరిగా చెప్పాలంటూ శ్రీలీల ఫ్యాన్స్ కొందరు సోషల్ మీడియా ద్వారా హితవు పలికే ప్రయత్నాలు చేస్తున్నారు. మరి వారి మాటలను ఈ అమ్మడు పట్టించుకుంటుందా అనేది చూడాలి. సినిమా ఇండస్ట్రీలో వ్యూహాల కంటే అనూహ్య పరిణామాలు ఎక్కువగా ఉంటాయి. కనుక వేటికి అయినా సిద్ధం అన్నట్టుగా ఉండాలి, ప్రతి అవకాశం ను సద్వినియోగం చేసుకోవడం కోసం కష్టపడాలని కొత్త వారికి శ్రీలీల సలహాలు ఇచ్చింది. ఇటీవలే ఈ అమ్మడు రవితేజ సినిమాలో హీరోయిన్ గా నటించేందుకు ఎంపిక అయ్యింది. మరో వైపు పవన్ మూవీలో కూడా ఈ అమ్మడు నటించబోతున్న విషయం తెల్సిందే.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com